

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 22 జులై 2025

పేజీలు 14


# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి



ప్రజలతో మాట్లాడుతున్న చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జిల్లా జాయింటు కలెక్టరు జి. విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, మిగతా 2లో..



## రాజకీయ ఉనికి కోసమే వైకాపా నాయకుల పాట్లు

• మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

5 లో






## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

# 329 అర్జీలు

- పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారం చూపాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

వివరాలు 2లో..








# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి



చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 38 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ మణికంఠ చందోలును, మిగతా 2లో..



8 లో

# తిరుమలలో ఘనంగా పల్లవోత్సవం




# సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనం: జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసులు**



మాట్లాడుతున్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసులు

**పెనుమూరు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో వారికి ఈ సరైన న్యాయం దొరుకుతుందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసులు అన్నారు. సోమవారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు ను మండల అభివృద్ధి అధికారి నీలకంఠేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమాచార హక్కును విలువైన పౌర హక్కుగా గుర్తించిన నేపథ్యంలో పార్లమెంట్ సమాచార హక్కు చట్టాన్ని 12.10.2005 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అధికారి ఈ చట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తూ ఉంటారని ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు దస్తావేజులు మెమోలు ఈ-మెయిల్ అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్కులర్లు, ఉత్తర్వులు, రిజిస్టర్లు, కాంట్రాక్టులు, నివేదిక నమూనాలు, క్రోడీకరించబడిన సమాచార గ్రంథం లిఖితపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిక్షిప్తం చేయబడి ప్రతి అంశం సమాచార అధికారి సెక్షన్- 8 లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను అర్జీదారునికి అందజేయాలని డిమాం డ్ చేశారు. ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని కోరారు. అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సహ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సభ్యులను కోరారు. కొన్ని ప్రభుత్వాలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, సాంబశివారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## మొదటిపేజీ తరువాయి వార్తలు

## పిజిఆర్ఎస్‌లో అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేది లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించి న అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

సబ్ - డివిజన్ , డిఎస్పీ సాయినాథను, డీ.టి.సి రాంబాబు లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజాఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

## నాయుడుపేటలో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం



**నాయుడుపేట, మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలోని ఎమ్మార్ టైలర్స్ వీధిలో సోమవారం ఓ ఎలక్ట్రికల్ బైక్ దగ్ద మయింది. వెంకటేష్ ఎమ్మార్ టైలర్స్ వీధిలోని తన దుకాణం ముందు ఎలక్ట్రికల్ బైక్ నిలిపి దుకాణంలో పనిచేసుకుంటున్నాడు. హఠాత్తుగా ఎలక్ట్రికల్ బైక్ నుండి మంటలు వ్యాపించి బైక్ పూర్తిగా దగ్ధమైంది. అందరూ చూస్తుండగా కాలి బూడిదైంది. దీంతో బైకు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బండిపెడితే దానికదే అంటుకుపోయిందని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు. కాలుష్యం నివారణ కోసం ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలు చేస్తే ఇలా తెచ్చేమో లేదో అలా అలా తగలబడిపోయిందని వాహనదారుడు వాపోయారు.

## ప్రత్యేక అలంకరణలో కొండమల్లీశ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వర స్వామికిఅభిషేక పూజలు చేశారు. సోమవారం కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే వెలసిఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## గోవింద మాల భక్తులకు అన్నదానం

**నగరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ నగరి పట్టణంలో ఉన్న ఓం శక్తి ఆలయమునకు తమిళనాడు దిండివనం నుండి విచ్చేసిన గోవింద మాల ధరించి తిరుమల వెళు పాదయాత్రల భక్తులకు ఆలయము నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. సుదూరం నుండి నడిచి వచ్చిన భక్తులకు స్థానిక ఎల్ కె ఆర్ గోల్డ్ ప్యాలెస్ అధినేత ఎల్ కె రామన్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమే గాక సహకరించి వారికి దగ్గరుండి భోజనం వడ్డించారు. గోవింద మాల భక్తులు వారి సహకారంలకు వారి దంపతులను ఆశీర్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొని వారి విశ్రాంతి తర్వాత తిరుమలకు వీడ్కోలు పలికారు.



## సుపరిపాలనకు తొలిఅడుగులో టిడిపి నాయకులు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో సుపరి పాలనలో తొలి అడుగుకార్యక్రమంలో భాగంగా సోమవారం టిడిపి నాయకులు 25 వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు వార్డు లో ప్రజలు కొన్ని సమస్యలు చెప్పడంతో ఆ సమస్యలను వెంటనే మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు కమిషనర్ మధుసూదన్ రెడ్డి అక్కడికి చేరుకుని సమస్యల పరిష్కారానికి ప్రజలు పార్టీ నాయకులతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సివిరెడ్డి 25వ వార్డు టీడీపీ ఇంచార్జ్ సద్దాం హుస్సేన్ దాదా పీర్ మధుమేగా సురేష్ రెడ్డి మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయంపై గ్రామస్తుల ఫిర్యాదు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం కాటిపేరి పంచాయతీ కాటి పేరి గ్రామం నందు ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారం తక్కువ కెపాసిటీ ఉన్నందున, గ్రామంలో విద్యుత్ వినియోగం అధికంగా ఉండటం చేత అనేకసార్లు ట్రాన్స్ఫార్మర్ కాలిపోయి విద్యుత్ అంతరాయం కలిగి గ్రామస్తులుఇబ్బందులకు గురవుతున్నారు. కావున టిడిపి నాయకులు కుమార్ రెడ్డి, గంగాధర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి, జ్ఞాన శేఖర్ నాయుడు మరియు గ్రామ ప్రజలు పుంగనూరు ఏడికి అదనపు ట్రాన్స్ఫార్మర్ కోరుతూ అర్జీ సమర్పించడం అయినది. అందుకు ఏడి సానుకూలంగా స్పందించి త్వరలోనే అదన ట్రాన్స్ఫార్మర్ బిగిస్తామని హామీ ఇచ్చారు.



## అభిషేక ప్రియుడికి ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి శ్రీ అభీష్టత మృత్యుం జయ స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మహేష్ లు ఉదయాన్నే పరమ శివునికి విశేషాభిషేకం అలంకరణ నిర్వహించారు. రాష్ట్ర నలుమూ లల నుంచి కాకుండా తమిళనాడు, కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అభిషేక పూజలో పాల్గొన్నారు. వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## నగరి నారాయణ పాఠశాలలో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నారాయణ పాఠశాలలో విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నగరి సి.ఐ. విక్రమ్ విద్యార్థులనుద్దేశించి మొబైల్ ఉపయోగం మంచిది కాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు, ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న వి.జి.యం డా. ఎ. శ్రీనివాసులు విద్యార్థులలో పాఠశాల దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందిం చుకోవాలని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. కిరణ్, ప్రిన్సిపల్ కార్తిక్, కో ఆర్డినేటర్ సుదర్శన్ మరియు ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు. పి.డి. పాండియన్ కార్యక్రమంను విజయవంతం చేసారు.

## ఎస్వీయూ సైన్స్ కళాశాలకు ఎన్పీటీఈఎల్ ప్రశంస



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ విద్యా విధానం-2020లో భాగంగా వర్సిటీలో విద్యార్థులు స్వయంగా ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందే కోర్సులను 'స్వయం' రూపొందించిన విషయం తెలిసిందే. ఈ కోర్సుల రూపకల్పన, బోధనలో ఐఐటీ, ఎన్ఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎస్వీయూ పీజీ కోర్సుల్లో స్వయం కోర్సులను ప్రవేశపెట్టింది. 2025 జనవరి - ఏప్రిల్ సెమిస్టర్లో వర్సిటీ సైన్స్ కళాశాల గణిత విభాగానికి చెందిన ఆచార్య భారతి కీలక భూమిక పోషించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రశంసిస్తూ ఎన్పీటీఈఎల్ సంస్థ ప్రశంసా పత్రాలు పంపింది. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మావతి ఆమెను అభినందించారు. వారు మాట్లాడుతూ ఎస్వియు సైన్స్ కళాశాల 'ఉత్తమ నూతన లోకల్ చాప్టర్' అవార్డును ఆచార్య భారతి 'స్పోక్' ప్రశంస అవార్డు అందుకోవడం ఆనందంగా వుందన్నారు.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షులు చెంగల్రా యాదవ్ అన్నారు. మండలంలోని కేశవ కుప్పం, జీలవారి కండిగ, సిడి కండ్రిగ, టీ కేయంపేట గ్రామాల్లో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి అనంతరం నాయకులు మాట్లాడుతూ మండలంలో కేశవ కుప్పం పంచాయతీ జీలవారి కండ్రిగ, టీకేఎం పేట, సిడీ కండ్రిగ గ్రామాలలో నిర్వహించారు. కార్యక్రమంలో .రాజా, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యదర్శి, జనా ర్ధన్ రాజు, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్, చంద్రన్, చంద్ర య్య, ఉపాధ్యక్షులు సోమశేఖర్ మాజీ సర్పంచి గోపాలరాజు, శీను, వెంకట ముని, బాల కృష్ణయ్య, లక్ష్మణ్ రాజు, రవిరాజ్ వెంకటరామయ్య ,కేశవులు, కార్వేటి నగరం డేటా అనలిస్ట్ కిషోర్ కుమార్, యూనిట్ నెంబర్ 18 యూనిట్ ఇంచార్జ్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన



**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో సోమవారం ప్రభుత్వ బాలురు, బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన తరగతులు విద్యార్థినీ విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు క్లుప్తంగా ప్లాస్టిక్ నిషేధం గురించి వివరించారు. వి.కోట మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుండి "ప్లాస్టిక్ వద్దు బ్రో" క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, ఇప్పటికే పలుమార్లు ప్రకటనల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధం అమలకు సహకరించాలని, ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాతో పాటు, నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చిన్నారులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మహిళా పోలీస్ వనిత పాల్గొన్నారు.

## పరమ పవిత్ర త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" కుప్పం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత రాకేష్ అనే అబ్బాయి వృత్తిరీత్యా బెంగళూరు నందు ఉద్యోగం చేస్తున్నారు.తన మొదటి జీతంతో దేవుని సేవ చేయాలని గొప్ప భావంతో, 10 భగవద్గీతలను తీసుకోవటం జరిగినది అని తెలిపారు. రాకేష్ మాట్లాడుతూ, భగవద్గీత దైవ గ్రంథాలను, మిత్రులకి, బంధువులకి అందిస్తామని సంతోషంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి - ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కృష్ణ , దేవరాజు, శరవణ, కృష్ణమూర్తి, శివకృష్ణ, రితీష్ కుమార్, శివకృష్ణ రాకేష్, లోకేష్, చరణ్, దిలీప్ వెంకటలక్ష్మి, జలజాక్షి, వాణి, కళ్యాణిలు పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ గోవిందమాంబా సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో భక్తుల భగవన్నామస్మరణల మధ్య కళ్యాణ మహోత్సవం రమణీయంగా జరిగింది. తిరుపతి జిల్లా అర్చక సమాఖ్య మండలి సభ్యులు దీవి అనంతబాబు,



అరసి నరేష్ శర్మలు కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో గురు బిడ్డలు, గ్రామస్తులు, గురు స్వాములు చిన్నయ్య, సుబ్బయ్య, కుంచంకొండయ్యా, సులభాదేవి, అమలాంబా సమేత పరిపూర్ణానంద, గురుబోధానంద స్వామి తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు

**- ఎమ్మెల్యే మురళీమోహన్**



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే డా కలికిరి మురళీమోహన్ మండలంలోని పి. కొత్తకోట పంచాయతీలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిం టికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో పి.కొత్తకోట గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ, కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా పి.కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన మురళి మోహన్ విద్యార్థులతో ముచ్చటించి విద్యాబోధన, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన ఆధునీకరణ పనులు, పశు వైద్యశాలలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన ఆధునీకరణ పనులను, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో రూ.21 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన ఆధునీకరణ, మౌళిక వసతులను, డి.మిట్టూరు గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి గంగారపు గోపి, క్లస్టర్ ఇంఛార్జ్ చంద్రబాబు నాయుడు, మాజీ జెడ్పీటీసీ బాబురావు, నాయకులు నేతాజీ నాయుడు, సర్పంచి పద్మజారాణి హెల్త్ ఆఫీసర్ కోమల, కుమార్ రాజా, గుండెకాయల మునిరత్నం, చెందు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఐఎఫ్టియు తిరుపతి నగర కన్వీనర్ పి లోకేష్ డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా సోమవారం తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియుల అనుబంధ అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. ఏపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్టియూ) తిరుపతి ప్రాజెక్ట్ కార్యదర్శి కె.నాగరత్న, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షురాలు జయప్రభ మాట్లాడుతూ అన్ని యాప్లు సవరిస్తూ ఒకే యాప్ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. పోషణ ట్రాకర్ యాప్ లో FRSను తొలగించాలని చెప్పారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తిరుపతి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ఆర్.సుజాత, కోశాధికారి ఇ.నిర్మల, అలాగే నాయకురాళ్ళు జె.గంగాదేవి, శశికళ, సుభాషిణి, సిఐటియు నాయకురాళ్లు వరలక్ష్మి, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో పెద్దిరెడ్డి కుటుంబం భయపడదు



**వి.కోట, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట తప్పుడు కేసులు బనాయించడం... కక్ష సాధింపు చర్యలతో ప్రతిపక్ష పార్టీలను భయభ్రాంతులకు గురిచేయడం... అక్క మహారాష్ట్రలతో డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రజల మనసులను పక్కదారి పట్టించడంలో సీఎం చంద్రబాబు నాయుడు నిష్ణాతులని వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు విమర్శించారు. సోమవారం ఆయన సూర్య పత్రికతో మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకుడిగా ఉంటూ మూడుసార్లు ఎంపీగా విజయం సాధించి ప్రజాపక్షంగా నిలబడి పోరాటం చేస్తున్న ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ విచారణ పేరుతో అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడాన్ని రాష్ట్రంలోని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. గతంలో కూడా ఎంపీ మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కక్షసాధింపుగా వ్యవహరించాలని, అయితే ఆ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి ఏ తప్పు చేయలేదని కడిగిన ముత్యంలో బయటకు వచ్చారన్నారు. పెద్ద రెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక కేసుల పేరుతో ఆ కుటుంబాన్ని భయపెట్టాలని చూడడం దుర్మార్గమన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాజం పేట ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వైసీపీ నాయకులు వెదురుకు ప్పంలోనిరసనను తెలియజేశారు. ఈ క్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పూనుకున్నదని, ఇందులో భాగంగానే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేపించి రిమాండ్ కు పంపించారని ఆరో పించారు. కార్యక్రమంలో మండలంలోని వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన "దువ్వూరు"



**గూడూరు, మేజర్‌న్యూస్ :** తిప్పగుంటపాళెం సహకార సంఘాన్ని మొదటి వరుసలో నిలబెట్టేందుకు కృషి చేస్తానని పర్సన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఇఓ రామానాయుడు సమక్షంలో పర్సన్ ఇన్‌చార్జ్‌గా రాజశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా కందల శీనయ్య, గోను కోటయ్య బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సహకార సంఘాలను ఏకీకృతం చేసిన సమయంలో ఆదాయంలో ఉన్న తిప్పగుంటపాళెం సహకార సంఘాన్ని రానున్న రోజుల్లోనూ మరింత ముందుకు తీసుకువేళతామన్నారు. సహకార సంఘం పరిధిలోని ఖాతాదారులు, రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ఎంఎల్ఏ పాశం సునీల్‌కుమార్, తానంకి నానాజిలకు ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, బిసిసెల్ అధ్యక్షులు మేకల కుమార్‌యాదవ్, తిక్కవరం సర్పంచ్ సతీష్‌రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌యాదవ్, తొణుకుమాల సర్పంచ్ త్రివిక్రమ్, ఉపసర్పంచ్ భాస్కర్, తిప్పగుంటపాళెంకు చెందిన రమణారెడ్డి, రఘురామిరెడ్డి, తెలుగుదేశం నాయకులు లింగారెడ్డి, యశ్వంత్, నందకుమార్, కార్యాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు రైతులు పాల్గొన్నారు.

## గుమ్మళ్లదిబ్బలో మెరైన్ పోలీసులచే వైద్య శిబిరం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** దుగరాజ పట్నం మెరైన్ పోలీస్‌ల ఆధ్వర్యంలో గుమ్మళ్లదిబ్బ గ్రామంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ సౌజన్యం తో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం గుమ్మల్లదిబ్బ గ్రామంలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ లోని డాక్టర్లు సుదర్శన్ రెడ్డి, రాఘవన్ తదితర సిబ్బంది ఆధ్వర్యంలో దుగ రాజపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహిం చినారు. ఈ మెడికల్ క్యాంపు లో గుమ్మల్లదిబ్బ గ్రామానికి చెందిన సుమారు 200 మందికి డాక్టర్లు పరిశీలించి వ్యాధులకు తగిన మందు లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిఐ వెంకటేశ్వర్ రెడ్డి ఎస్ఐ అంజి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రికి చిల్లకూరు వద్ద ఘన స్వాగతం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డికి చిల్లకూరు వద్ద తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. సోమవారం మధ్యాహ్నం చిల్లకూరులోని బ్యారేజీ వే బ్రిడ్జి వద్ద ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్, పెంచకోన లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మెన్ తానంకి నానాజి ఆధ్వర్యంలో భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా చిల్లకూరు, కోట, వాకాడు చిట్టమూరు గూడూరు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మంత్రికి పలువురు నాయకులు తమ తమ ప్రాంతాల్లోని సమస్యలపై వినతి పత్రాలు అందచేశారు.

## ఏపీఎండీసీ ద్వారా అప్పులు ప్రమాద ఘంటికలు

### తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపిఎండిసి), రూ.9వేల కోట్ల విలువైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు జారీ చేసింది. ఈ డిబెంచర్లకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యక్ష డెబిట్ ఆదేశం ద్వారా ఒక ప్రైవేట్ డిబెంచర్ ట్రస్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా నుండి నేరుగా నిధులను తీసుకునే అధికారం కల్పించబడిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని, రాష్ట్ర ఖజానా నుండి నిధులను ఉపసంహరించుకోవడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరి అని నిర్దేశించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 203, 204లను ఈ ఆదేశం బైపాస్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని ప్రశ్నించారు. అలాగే, ఈ డిబెంచర్ల ద్వారా వచ్చిన నిధులు మైనింగ్ లీజులకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి మళ్లించబడుతున్నాయి. ఇది వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయడంతో సమానమన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా రాష్ట్రాలు అప్పు చేయకూడదని నిర్దేశించే ఆర్టికల్ 293(3) నియమావళిని ఉల్లంఘించడం కాదా అని కూడా ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(3)ల నియమావళిని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేసారు.

## కబ్జాకు గురవుతున్నవంకలు.. మూడు ఊర్లకు పొంచి ఉన్న వరద ముప్పు

### పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



**పుంగనూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బాలగురవయ్య పల్లి రాజులూరు నాయుడు ఇండ్లు గ్రామ ప్రజలు సోమవారం విలేఖరితో మాట్లాడుతూ మా చెరువుకు సుబ్బమ్మ చెరువు పుంగమ్మ చెరువు రాయల్ చెరువు బ్రహ్మకమలం ఒడ్డు నుండి వంక కాలం ద్వారా నీరు వస్తుందని అయితే వంక మొత్తం కబ్జాకుగురై చెరువులోకి రావలసిన నీరు పంటపొలాల మీదుగా ఊర్లలోకి పోయే ప్రమాదం ఉందని దీనివలన కొన్ని వందల ఎకరాల పంటలు నీటిలో మునిగిపోతాయని గతంలోనూ మా ఊర్లలో ఇండ్లు లోకివరద నీరు చేరడం వల్ల చాలా ఇబ్బందులు పడ్డామని ఈ విషయమై అనేకసార్లు అధికారులకు తెలిపామని



అధికారులు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించకపోతే మూడు ఊళ్లలోని రైతులు సంబంధిత అధికారుల ఆఫీసుల ముందు బైఠాయించి ధర్నా చేయడానికి వెనుకాడబోమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగాధరమ్ నాయుడు, వెంకటాచపతి బోయ కొండప్ప, చిన్నబ్బ, సత్యజగదీష్, రాజు, మోహన్‌నాయుడు, మధునాయుడు, జానకి, రాజు పాల్గొన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డి ఈ రాజేంద్రను ఫోన్ ద్వారా వివరణ కోరగా రెవిన్యూ సర్వే అధికారులు కాలవను సర్వే చేసి బౌండరీస్ చెబితే మా జేఈని పంపి కాల్వ కొలతలు వేసి ఎస్టిమేషన్ వేసి శాంక్షన్ కోసంపై అధికారులకు పంపుతామన్నారు.

## జీవన ఎరువులతో పంటకు బలం : కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జీవన ఎరువులతో పంటకు బలం అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ అమలలో భాగంగా కలెక్టరేట్లో సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలనుస్వీకరించిన అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్ డిఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు వర్షాకాలానికి ముందు పొడి విత్తనాలు విత్తడం, నేల సారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం. ఆరోగ్యకరమైన నేల, నేలలో పోషకాల వృథా తగ్గింపు. జీవన ఎరువుల పంటకు బలం అని పేర్కొన్నారు. అనంతరం రైతులకు జీవన ఎరువులు పంపిణీ చేశారు.





## కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని



కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా సోమవారం చిత్తూరు రూరల్ మండలం బిఎన్నార్ పేట, గువ్వకల్లు, పెరుమాళ్ళ కండిగ, చింతలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ.. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు. బిఎన్‌ఆర్ పేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు క్రికెట్ కిట్లను అందించి విద్యార్థులతో సరదాగా ఆడుకున్నారు. గువ్వకల్లు గ్రామంలో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. పెరుమాళ్లకండిగ గ్రామంలో గోకులం షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు సిఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్ర ప్రకాష్, వెంకటేష్ యాదవ్, శశికర్ బాబు, రఘు, మోహన్ రాజ్, మేసక్, ఎంపిటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## సంస్కృతంలో జ్ఞానం పెంపునకు పరిషత్తులు ఏర్పాటు

### వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సంస్కృతంలో విద్యార్థులకు పలు శాస్త్రాలలో జ్ఞానాన్ని పూర్తి స్థాయిలో అందించేందుకు జాతీయ సంస్కృత వర్సిటీలో ప్రత్యేక పరిషత్తులను ఏర్పాటు చేశామని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి చెప్పారు. వర్సిటీలో విద్యార్థుల విభిన్న కౌశలాల సంవర్ధనకు ఏర్పాటు చేసిన వివిధ పరిషత్తులను ఆయన సోమవారం అన్నారావు భవనంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృత భాషలో భాషా కౌశలాన్ని సంపాదించడం కొరకు వాగ్వర్ధినీ పరిషత్, ఆంగ్ల భాషకు మాక్స్ ముల్లర్ ఇంగ్లీష్ క్లబ్, హిందీ భాష జ్ఞాన సముపార్జన కోసం తులసీదాస్ హిందీ పరిషత్, తెలుగు భాషకు అన్నమాచార్య సాహిత్య కళాపరిషత్, సంస్కృతానికి శ్రీవేమ భూపాల కళాపరిషత్లను ఏర్పాటు చేశామన్నారు. ఉత్కర్ష మహోత్సవంలో అన్ని పరిషత్తులు కూడా వారి వారి పరిషత్ ద్వారా మ్యాగ్జైన్సని సిద్ధం చేసి విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా కార్యాచరణ చేయాలని సూచించారు. అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల గౌరవ అతిథిగా విచ్చేసి ఈ పరిషత్తులు మహత్వాన్ని వర్ణించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ విభాగాలలో ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ భూషణరథ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ బాగ్, డాక్టర్ ఉదయన హెగ్డే, ప్రొఫెసర్ ఆర్ దీప్తి, డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ లతా మంగేష్, డాక్టర్ వేద ప్రకాష్, డాక్టర్ డి నల్లన్న, వివిధ పరిషత్తుల కోఆర్డినేటర్స్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజకీయ ఉనికి కోసమే వైకాపా నాయకుల పాట్లు

## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజకీయ ఉనికి కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాట్లు పడుతున్నట్లు ఆర్అండ్‌బి శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మధ్యాహ్నం గూడూరు పట్టణంలో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాకీయ ఉనికి కోసం రాష్ట్రంలో చిచ్చు రేపుతున్నారని విమర్శించారు. రౌడీయిజం పోయి ప్రజలు ప్రశాంతంగా ఉన్న సమయంలో తిరిగి ఫ్యాక్షన్ రాజకీయాలను గుర్తుకు తెస్తూ వైకాప అధినేత జగన్ కుతంత్రాలు చేస్తున్నారన్నారు. వైకాప పాలనలో రాష్ట్రం అల్లకల్లోలం అయితే ఆ పాపాలను శుద్ధి చేస్తూ బ్రాండ్ చంద్రబాబు పాలనతో కుదుట పడుతుందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలు పట్టని పార్టీ వైకాప అని శాసనసభ్యులుగా ఉండి అసెంబ్లీకి రాకుండా ప్రజా ధనం లూటీ చేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లగా పాలన సాగుతున్నట్లు తెలిపారు. కుంభకోణాల మయమైన రాష్ట్రం నేడు ప్రక్షాళన సాగుతూ సాగునీటి ప్రాజెక్ట్‌లు, పరిశ్రమల పనులు చేరుకుగా సాగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతులకు రైతు భరోసా అమలు దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో గత పాలకుల నిర్లక్ష్యానికి గుర్తుగా ఉన్న దెబ్బతిన్న




రహదారులు నేడు సుందరంగా తయారౌతున్నట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గుర్తుగా ఉన్న పైవంతెన, పంబలేరు వంతెన మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తా నని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని రహదారుల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయా లని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన లబ్దిదారులతో చర్చించారు. ఇంకా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తానంకి నానాజి, పులిమి శ్రీనివాసులు, శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, ఇజ్రాయేల్‌కుమార్ నరసింహులు, కోడిపర్తి శ్రీధర్, చిల్లకూరు, కోట, వాకాడు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి తోమాలసేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యాహ వచనం, కుంభారాధన, ఉక్తహెూమాలు నిర్వహించారు. సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులు, కౌతుకమూర్తులు, స్నపన మూర్తులకు బలిమూర్తులకు పవిత్రాలు సమర్పించారు. అదే విధంగా విష్వక్సేన, ద్వారపాలకులు, భాష్యకార్లు, గరుడాళ్వార్, యాగశాలలోని హెూమగుండాలు, బలిపీఠం ధ్వజస్తంభం, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామి వారికి పవిత్రాలు సమర్పించారు. సాయంత్రం సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఆ తరువాత యాగశాలలో వైదిక కార్యక్రమాలు చేపడతారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# స్వపరిపాలనలో తొలి అడుగు

## కూరపాటి శంకర్ రెడ్డి

### భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు... హెూరెత్తిన నారాయణవనం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో మంగళ హారతులు, దప్పుల



మోతతో పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే హేమలత ఆధ్వర్యంలో గిరిబాబు అధ్యక్షుతన ఘనస్వాగతం నారాయణవనం మండలంలో సోమవారం సాయంత్రం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మానికి విచ్చేసిన సత్యవేడు నియోజకవర్గం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే హేమలత, పూతలపట్టు ఎమ్మెల్యే మురళి మోహన్, మాజీ ఎంపి. పనబాకల లక్ష్మి, రాష్ట్ర యాదవ్ సంఘ అధ్యక్షులు నర్సింహాయాదవ్ కు తెలుగు తమ్ములు ప్రజలు మంగళ హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో మొదటగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి దప్పులమోతతో నారాయణవణంలో పూల వర్షంతో కొనసాగడం గమనార్హం.ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించడం మండలంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఉన్న కేడర్ ను కలుపుకొని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ నియోజకవర్గం ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ముందుకు వెళ్తానని కూరపాటి శంకర్ రెడ్డి తెలియజేశారు. శంకర్ రెడ్డి రాకతో తెలుగు తమ్ముళ్లు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

# ఎర్రచందనం కేసులో ఐదేళ్లు జైలు శిక్ష

## మూడు లక్షలు జరిమాన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం కేసులో ఇద్దరు నిందితులకు ఐదేళు జైలు శిక్ష, మూడు లక్షల జరిమానా విధిస్తూ తిరుపతి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎ.నరసింహామూర్తి సోమవారం తీర్పు చెప్పారు. డిప్యూటీ రేంజ్ అధికారి బాబు ప్రసాద్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. 2018 వ సంవత్సరం జూలై 3న బెంగళూరుకు చెందిన టి.మునియప్ప, ఎం.మంజునాథలు ఆరు ఎర్రచందనం దొంగలను తరలిస్తుండగా రొంపిచెర్ల మండలం, మోటుమల్లెల గ్రామపంచాయతీ, పెండ్లికణం గుడి సమీపంలో అప్పటి రేంజ్ ఆఫీసర్ రామ్లా నాయక్, సెక్షన్ ఆఫీసర్ చిన్నబాబు, బీట్ ఆఫీసర్ జగదీష్ దాడి చేసి పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ఆరు ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకొని నిందితులతో పాటు కోర్టుకు అప్పగించారు. కోర్టులో జరిగిన విచారణలో నిందితులు దోషులని తేలడంతో జడ్జి ఐదేళ్లు జైలు శిక్ష, మూడు లక్షల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. నిందితులను నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలుకు తరలించారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

## నియోజక ఓటరు నమోదు అధికారి కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గలోని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నియోజక ఓటరు




నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నియోజక ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ నగరంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 90 పోలింగ్ కేంద్రాల్లో 1200 కు పైన ఓటర్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు కంటే ఎక్కువ ఉంటే సమీపంలోనే మరో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాల వివరాలు అందరూ పరిశీలించి అభిప్రాయం తెలపాలని అన్నారు. ఒకే కుటుంబంలోని వారి ఓట్లు ఒకే కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ రఘువంశీ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహసీల్దార్ సురేష్ కుమార్, ఈడిటి సుధాకర్‌నాయక్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 329 అర్జీలు

## పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారం చూపాలి

## తిరుపతి జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంనకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, తదితర ఏర్పాట్లు చేసి వచ్చిన అర్జీదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్లో నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు.



**శాఖల వారీగా అర్జీల వివరాలు...** రెవెన్యూ -165, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 13, సివిల్ సప్లైస్ - 5, పోలీస్ శాఖ -18, నేషనల్ హైవేస్-2, సర్వే, ల్యాండ్ రికార్డ్స్-19, స్కూల్ ఎడ్యుకేషన్-15, హయ్యర్ ఎడ్యుకేషన్-3, రూరల్ పావర్టీ-5, రూరల్ డెవలప్మెంట్-2, ఏపీఎస్ ఆర్ఈఐఎస్-28 , ఏపీఎస్పీడీసీఎల్ -6, పంచాయతీ రాజ్-20, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-1, బీసీ వెల్ఫేర్-1, ఫ్యామిలీ వెల్ఫేర్-1, స్కిల్ డెవలప్మెంట్-1, జిఎస్‌డబ్ల్యూఎస్-10, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్- 2, కో-ఆపరేటివ్ సొసైటీస్ - 1, డిసేబుల్డ్ వెల్ఫేర్ - 1, హౌసింగ్ - 3, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ - 2, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ - 1, వాటర్ రిసోర్సెస్ - 2, మైన్స్ అండ్ జియాలజీ - 1, తుడా - 1 వెరసి మొత్తం 329 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీలపై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

## సమాచారహక్కు చట్టంపై అవగాహన తప్పనిసరి



**రేణిగుంట, మేజర్ న్యూస్ :** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని రిటైర్డ్ ఈఓపి.ఆర్డి నాగరాజు కుమార్ తెలిపారు. సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖ అధికారులకు రేణిగుంట ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేణిగుంట ఎంపీడీవో ప్రభురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఈఓపి.ఆర్డి నాగరాజు కుమార్ మాట్లాడుతూ చిత్తూర్ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్ నాయుడు ఆదేశాలు మేరకు నేడు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.

## దేశంలోనే మద్యం స్కాం చాలా పెద్దది

**- సాక్షా దారాలతోనే ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ జరిగింది**

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** దేశంలో బోఫోర్స్ స్కాం కంటే మద్యం స్కాం చాలా పెద్దదని, ఈ స్కామ్ లో పూర్తిస్థాయి ఆధారాలతో విచారణ అధికారులు ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం సమర్థనియమని మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఏపీలో ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ. 3,500 కోట్లు మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడిందని ఆరో పించారు. ఇంత భారీ స్కాం దేశంలో మరెక్కడా జరగలేదని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వంలో విచ్చలవిడిగా దోపిడీకి తెర తీసి నేడు కేసుల్లో చిక్కు కున్నారని, వీటిని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ స్కామ్ లో ప్రభుత్వం దారి మళ్ళిన డబ్బులు మొత్తం రికవరీ చేయడం జరుగుతుందన్నారు.

## అగ్ని ప్రమాద నివారణపట్ల అవగాహన సదస్సులు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాల ఎంబిఏ, ఎంసిఏ కళాశాల ఇంజనీరింగ్ కళాశాలలో విడివిడిగా విద్యార్థులకు అగ్ని ప్రమాద నివారణలపై అవగాహన కల్పించడానికి ఫైర్ సర్వీస్ వారిచే అవగాహన సదస్సును సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ సదస్సులో పలమనేరు ఫైర్ ఆఫీసర్ మనోహరన్ వారి సిబ్బంది రెడ్డప్ప రెడ్డి, ఇతర సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఏదైనా అగ్ని ప్రమాదం ఏర్పడినప్పుడు దాని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రాక్టికల్ గా విద్యార్థులకు ప్రదర్శించారు. ప్రమాదం జరగకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిట్టేడు ఎస్టి గురుకుల పాఠశాల తనిఖీ



**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చిట్టేడు ఎస్టి గురుకులాన్ని సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ తనిఖీ చేశారు. చిట్టేడు ఎస్టి గురుకుల పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక కావడంతో, ఈ పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలన చేశారు. పీఎం శ్రీ పాఠశాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రానున్న నేపథ్యంలో, దీన్ని ఉత్తమ పాఠశాలగా తీర్చి దిద్దుతామన్నారు . ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ శివశంకర్, ఎంఈఓ మస్తానయ్య, ప్రిన్సిపాల్ శుభకర్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజక వర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలి



**గూడూరు మేజర్‌న్యూస్:** గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలని అసంపూర్తిగా ఉన్న రహదారులు వంతెనలను వెంటనే వినియోగం లోకి తీసుకురావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ కోరారు. సోమవారం గూడూరు పర్యటనకు వచ్చిన ఆర్అండ్‌బి మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డికి సిపిఐ నాయకులు పలు విజ్ఞాపనలు అందచేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శిధిలమైన ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌ను వెంటనే పునర్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సివిఆర్ కుమార్, సునీల్ , జమాల్ , తదితరులు

## గిరిబాబు నాయుడుకు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల కార్యనిర్వహణ కార్యదర్శి ఆరూరు గిరిబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు, బంధువులు, పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళ సుఖశాంతులతో ఉండాలని తెలుగుదేశం పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## విధులకు హాజరు కాకపోతే చర్యలు తప్పవు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో సుదీర్ఘకాలం విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని డీఈఓ కేవీఎన్ కుమార్ హెచ్చరించారు. ఇందులో భాగంగా ఓజిలి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఎం.సుమనకుమారి గత ఏడాది డిసెంబర్ ఒకటో తారీఖు నుంచి విధులు హాజరుకావడం లేదని, అలాగే దొరవారిసత్రం మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఏ.విశ్వనాథం గత ఏడాది మార్చి 29వ తేదీ నుంచి విధులకు హాజరుకాలేదన్నారు. తక్షణం సంబంధిత ఉపాధ్యాయులు విధులకు హాజరు కావాలని, లేని పక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రుచికరమైన భోజనం అందించండి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడంలో రాజీపడద్దని ఎమ్మెల్యే వెంకటసుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ అన్నారు. ఏర్పేడు మండలం పల్లంపేట, పంగూరు ఉన్నత పాఠశాలలో అమలు జరుగుతున్న మధ్యాహ్నం భోజన పథకాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. భోజనం నాణ్యత పై విద్యార్థులను ఆరా తీశారు. ప్రతినిత్యం సుశీ శుభ్రతలతో కూడిన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ మహిళలకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్, రామచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## పీజీఆర్ఎస్ కు 12 ఫిర్యాదులు

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 12 సమస్యలు వచ్చినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో అధికారికి అటెండర్ మధ్య వాగ్వాదం

**- అటెండర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన సబ్ రిజిస్ట్రార్**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నిత్యం రద్దీగా ఉండే రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో ఒకసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటు చేసింది. సబ్ రిజిస్ట్రర్ ఆనంద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు విధుల్లో ఉన్న తనపై అటెండర్ తిరుమలేష్ ముగ్గురితో కలిసి దాడికి ప్రయత్నించినట్లు, ఆయన రేణిగుంట అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తనపై ముగ్గురు వ్యక్తులు దళిత సంఘాల నాయకులు మని సంఘాల పేరుతో కార్యాలయంలో గట్టిగ అరుస్తూ ఉద్యోగాలను భయభ్రాంతులకు గురి చేస్తూ బీభత్సం సృష్టించారని తెలిపారు. వివరాల్లోకెళ్తే విధులలో పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న తిరుమలేష్ అనే అటెండర్ ఉద్యోగి తనను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి అంటూ బెదిరింపులు పాల్పడడంతో అతడిని విధుల్లో చేర్చుకోలేదని సబ్ రిజిస్ట్రర్ ఆనంద్ రెడ్డి తెలిపారు. నీపై వస్తున్న ఆరోపణకు సంబంధించి ఉన్నత అధికారులతో చర్చించాకే విధుల్లో తీసుకుంటామని చెప్పడంతో యువర్ ఆగ్రహానికి లోనైనా తిరుమలేష్ ఈ క్రమంలో ఇరువురు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చూసుకోవడంతో విధులకు ఆటంకం కల్పించిన తిరుమలేష్ పై దస్తావేజు లేకర్లుతో కలసి రేణిగుంట పోలీసులకు ఫిర్యాదు చేశామని తనకు న్యాయం కల్పించాలని ఫిర్యాదు చేశారు. వీటితో పాటు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## బంగారం లాంటి కుటుంబాలను సృష్టించడమే ప్రభుత్వం లక్ష్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణం 22 వవార్డు తెలుగుగంగ కాలని సచివాలయంలో పి 4 బంగారు కుటుంబం కార్యక్రమం అవగాహన కార్యక్రమం సచివాలయం సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి , వార్డు ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి (సుబ్రమణ్యం) పాల్గొన్నారు. ఈ పి 4 పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్ కార్యక్రమాన్ని ఉద్దేశించి నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక అసమానతలు తగ్గించి పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పి 4 యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వంతో పాటు ప్రైవేటు వ్యక్తులను, ప్రైవేటు వ్యవస్థను భాగస్వామ్యం చేసి 2047 సంవత్సరం కల్లా ఇరవై లక్షలు పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారు చేసి పేదలు ఇళ్లలో వెలుగులు నింపడానికి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన పథకం ఈ పి 4 విధానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం అడ్మిన్ సునీల్, వెల్ఫేర్ సెక్రటరీ మునిక్రిష్ణా రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పూల శేఖర్, పసుపులేటి శంకరయ్య, చెంబేటి బాలయ్య, సులేమాన్, తేజ, లోకేష్, శివ, హరి, అప్సర్. ఆర్ పిలు వెంకటలక్ష్మి, దివ్య, గంగ భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11నుంచి బిఈడీ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలోని కళాశాలల్లో బీఈడీ చదువుతున్న విద్యార్థులకు ఆగష్టు 11 నుంచి 14వ తేదీవరకు రెండవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల ఫీజు ఈనెల 28వ తేదీలోపు చెల్లించి 30 వతేదీలోపు పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు కోసం వర్సిటీ అధికారిక వెబ్ సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ పోటీలకు 12 మంది ఎంపిక



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** 2025 ఆగస్టు నెల 9వ తేదీన విశాఖపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ క్రీడా పోటీలకు చిత్తూరులో ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి మోహన్ బాబు తెలిపారు. సోమవారం నగరంలోని మెకానికల్ గ్రౌండ్‌లో ఆరవ జూనియర్ సబ్ జూనియర్ రాష్ట్ర పారా అథెటిక్ ఛాంపియన్షిప్ క్రీడల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రన్నింగ్, షాట్ పుట్, డిస్ త్రో, జావిలింగ్ త్రో, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించామన్నారు. ఈ క్రీడలు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నాలుగు శాతం రిజర్వేషన్ వివిధ ఉద్యోగాల్లో కల్పిస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో విశాఖపట్నంలో జరిగే పోటీ లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. చిత్తూరు జిల్లాలో జరిగిన క్రీడల్లో 12 మంది ఎంపిక అయ్యారని వీరు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డి ఎస్‌డిఓ బాలాజీ, వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో చిట్టమూరులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం చిట్టమూరు పిహెచ్సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్,వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధి లక్షణాలు,ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు.పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు,మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్, బిపి,షుగరు పరీక్షలతోపాటు మహిళలు,పురుషులకు నోటి క్యాన్సర్,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.పింక్ బస్సు ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేదల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఎం పద్మావతి,డాక్టర్ సుఖేంద్ర, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్యభాను, స్థానిక లక్ష్మీ నారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ బాబురావు,సూపర్వైజర్లు హైమావతి, నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు వైదేవి, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విజనరీ ముఖ్యమంత్రితో రాష్ట్రంలో అభివృద్ధి



**శ్రీకాళహస్తిరూరల్, మేజర్‌న్యూస్:** ఓటమి పాలన లో విజనరీ కలిగిన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండడంతో రాష్ట్రం లో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాలతో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వేడాం, పెద్ద మిట్టకండ్రిగ, వేడాం ఎస్టీ కాలనీ, రామాపురం, రామలింగాపురం, సుబ్బానాయుడు కండ్రిగ గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. కూటమి ప్రభుత్వ పాలన గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కింతల కృష్ణయాదవ్, రంగినేని చెంచయ్య నాయుడు, బత్తి రెడ్డి, కామేష్ యాదవ్, మాజీ ఎం పి పి. విజయలక్ష్మి, జగదీశ్వర్ రెడ్డి, రేవిళ్ళ రమేష్, సుభాషిని, అనూష, కృష్ణం నాయుడు, దొరై రాజ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కృష్ణంనాయుడు,చరణ్, మనోహర్, హరికృష్ణ, హరి రాయల్, సుధాకర్ రాయల్, గోపి, చుక్కల రమేష్, సుదర్శన్ రెడ్డి, శివ ప్రసాద్, యువరాజ్, దేవారెడ్డి, సుధాకర్, సుబ్రమణ్యం రెడ్డి, దిలీప్ కుమార్, కుప్పారెడ్డి, మనోహర్, ఆంజనేయులు, బత్తెయ్య, చిరంజీవి, హరి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుట్రలో భాగమే మిధున్ రెడ్డి అరెస్ట్



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పాత బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసిసోమవారం వైసిపి నాయకులు మూతికి నల్ల రిబ్బన్ కట్టుకొని ప్లే కార్డు లు పట్టుకొని డాక్టర్ నానాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీనిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాజకీయ కుట్రలో భాగంగానే రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డిని అరెస్ట్ చేశారని అన్నారు రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన సాగుతున్నదని కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతున్నారని వైసీపీ నాయకులను అనవసర కేసుల మీద అరెస్ట్ చేస్తున్నారని వారు వాపోయారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష ఎంపీపీ అకిసాని భాస్కర్ రెడ్డి కొండవీటి నాగభూషణం చెంగారెడ్డి రాజశేఖర్ రెడ్డి రాజేష్ మునిసిపల్ కౌన్సిలర్లు సర్పంచులు ఎంపీటీసీలు పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం..

**- ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం... మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అనే వ్యక్తి చిత్తూరు జిల్లా లో రాజకీయంగా బలపడుతూ కుప్పాన్ని కూడ తన ఆధీనంలోకి తీసుకుని కుప్పం మున్సిపాలిటీ ని వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుచు కోవడం తో అది జీర్ణించు కో లేని చంద్రబాబు తండ్రి మీద ఉన్న కోపాన్ని కుట్ర పూరితంగా. ఆయన కుమారుడు రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ని అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంజీవయ్య మాట్లాడుతూ మిథున్ రెడ్డికి మూడు సార్లు ఎంపిగా గెలిచిన మిధున్ రెడ్డి ని అక్రమ మద్యం కి అసలు సంబంధం లేక పోయిన తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేపించి సను కా నందం పొందుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జెట్టి వేణుయాదవ్, సుబ్రమణ్యం రెడ్డి, శ్రీదర్, మోహన్ రెడ్డి, హుస్సేన్, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య.. భర్తతో విభేదాలే కారణం!

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణం రాజగోపాలపురంలో నివాసం ఉంటున్న దబ్బుగుంట సుమతి(30) ఆత్మహత్య చేసుకుంది. భర్తతో విభేదాల కారణంగా మనస్తాపం చెంది ఆదివారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్షుద్ర పూజలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**తడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండూరు గ్రామపంచాయతీ నేషనల్ హైవే ని ఆనుకొని ఉన్న ఓం శ్రీ జగత్ చాముండేశ్వరి శక్తిపీఠం లో రకరకాల క్షుద్ర పూజలు, శబ్దాలు, శక్తిపీఠం చుట్టుపక్కల క్షుద్ర పూజలు చేసిన తర్వాత నిమ్మకాయలు, టెంకాయలు పసుపు కుంకుమతో కొండూరు గ్రామ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి వందవాకం నాగరాజు తెలిపారు.



ఈ విషయమై అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన, అధికారులు బోర్డులు పెట్టిన, పూజారి మాత్రం ఆ ప్రాంగణాన్ని వదిలి పోలేదు. ఆ ఆవరణంలో ఉండే కొండూరమ్మ గ్రామ దేవతే మాకు చాలు, మాకు ఎటువంటి శక్తి పీఠాలు అవసరం లేదని పూజారికి చెప్పిన వినలేదని గ్రామస్తులు తెలిపారని, మహిళలు, పురుషులు, ఫోటోలు ఉన్నాయని, ఆయుర్వేదిక మందులు కూడా వాడుతున్నారని, కొండూరు గ్రామంలో ఈమధ్య చాలామందికి మరణం సంభవించి చనిపోయారని, ఇలా జరగటంతో కొండూరు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని సిపిఎం (యం) నాయకులు తెలిపారు. ఆదివారం కొండూరు గ్రామస్తులు శక్తి పీఠాన్ని ధ్వంసం చేసినప్పుడు అధికారులు వారం రోజులు సమయం అడిగారని, కాబట్టి ఈ వారం రోజుల్లో ఆ శక్తిపీఠాన్ని పూర్తిగా తీసి వేయించి కొండూరు గ్రామ ప్రజల భయాన్ని పోగొట్టాలని సిపిఐ(యం) తరపున తెలియజేస్తున్నామని హెచ్చరించారు. పై కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు సుధాకరరావు, మండల సిఐటియు కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ

**- రూ. 45 వేల నగదు, 25 గ్రాముల బంగారం అపహరణ**

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** పట్టపగలే రెండు ఇళ్లలో దొంగలు పడి తలుపులు పగలగొట్టి బీరువాలోని బంగారు నగలు, డబ్బులను చోరీ చేసిన సంఘటన రొంపిచెర్ల మండలం లోని చిచ్చిలివారి పల్లె గ్రామ పంచాయతీ, రావిళ్ళవారి పల్లె గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి... మోడెం రమణయ్య ఇంటికి బీగాలు వేసి వ్యవసాయ పొలం వద్ద వరి నాటు వేసేందుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. ఇదే అదునుగా చూసుకొని దొంగలు ఇంటి బీగాలు పగలగొట్టారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరబందర గా పడి ఉన్నాయని తెలిపారు. బీరువా బీగాలు పగలగొట్టి అందులోని రూ.40 వేల నగదు, 25 గ్రాముల బంగారు నగలు చోరీ చేశారని అన్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన మోడం చిన్నస్వామి కూడా వ్యవసాయ పొలం వద్ద వెళ్లడంతో అతని ఇంటి తాళాలు కూడా పగల గొట్టి, బీరువా తాళాలు పగలగొట్టి అందులోని రూ.5 వేల నగదును చోరీ చేశారని తెలిపారు. ఈ విషయాన్ని బాధితులు రొంపిచెర్ల పోలీసు లకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ఎర్రచందనం దుంగలు స్వాధీనం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** ఏర్పేడు మండలం పాపా నాయుడు పేట సెక్షన్ చెల్లూర్ బీట్, పాయల్ సెంటర్ సమీపంలో అటవీ అధికారులు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసు కున్న ఘటన సోమవారం జరిగింది. తిరుపతి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి కథనం మేరకు పాయిల్ సెంటర్ ప్రాంతం నుండి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు అందిన రహస్య సమాచారంతో అప్రమత్తమైన సిబ్బంది ఆదివారం రాత్రి పాయల్ సెంటర్ సమాధుల దారి వద్ద కాపు కాశారు. వేకువజామున ఈ ప్రాంతంలోని చెట్ల పొద ల్లో తనిఖీలు చేయగా 157 కిలోల బరువు కలిగిన 5 ఎర్రచందనం మోట్లు లభ్యమయ్యాయి. ఎర్రచందనం విలువ రూ.1.30 లక్షలుగా ఎఫ్ ఆర్ ఓ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎఫ్ ఎస్ ఓ శంకరప్ప ఎఫ్ఆర్ఓ మునియా నాయక్ జ్యోతి బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుత్తూరు శివాలయం భూములను స్వాధీనం చేసుకోండి




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీసదాశి వేశ్వరస్వామి ఆలయ భూములను అధికారులు పరిరక్షించాలని కోరుతూ స్థానిక సమాచార హక్కుల వేదిక, ఎంఆర్పీ ఎస్, అంబేద్కర్ సంఘాల నాయకులు సోమవారం ఆలయం వద్ద ధర్నా నిర్వహించారు. సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కె. మురగారెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములను పరిరక్షించాల్సిన ఆలయ కార్యనిర్వహణ అధికారి (ఈఓ) రాజకీయ నాయకులతో చేతులు కలిపి ఆలయానికి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఆలయ స్థలంలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం జరిగిందని, దీనిపై హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆలయ స్థలంలో చిన్న చిన్న పూల అంగళ్లను తొలగించడం అన్యాయం అన్నా రు. బ్యాంకు ఏటీఎంలకు అనుమతించిన అధికారులు పేదలైన పూల వ్యాపారులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక వారం లోపు ఈ సమస్యలను పరిష్కరించకపోతే వచ్చే సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు హేమలత. సుబ్రమ్మ, సురేష్ బాబు, కిరణ్ కుమార్, యోగేష్ అన్నుకుమార్, మునివేలు, వినోద్ మధు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారంలో చోరీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** మండలంలోని సుద్దగుంట గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కోళ్ల ఫారం లో సుద్దగుంట గ్రామస్తులు అయినా గురవయ్య, లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం, అనే ముగ్గురు పట్టపగలే తలుపులు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు, గ్యాస్ సిలిండర్,100 కోళ్లు, ఇనప రాడ్లు, ఫీడర్లు దింకాలర్స్, సీసీ కెమెరాలు వైర్లు కట్ చేసి దొంగతనానికి పాల్పడ్డారు. దీనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అయినా బాధితుడు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడమే లేదని బాధ్యతలు వాపోయారు.

## దాడిలో గాయపడ్డ వ్యక్తి కనబడలేదు



ఫైల్ ఫోటో

**పుంగనూరు మేజర్‌న్యూస్:** దాడిలో గాయపడ్డ వ్యక్తి కనబడట్లేదని అతని భార్య తెలపడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని మాగాండ్లపల్లి పంచాయతీ పెద్ద బర్నేపల్లి గ్రామానికి చెందిన చెంగప్ప కుమారుడు శంకర్(39) ఈనెల 18వ తేదీ అదే గ్రామానికి చెందిన తన తమ్ముడైన చంద్రశేఖర్ దాడి చేయడంతో గాయపడిన కారణంగా పుంగనూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారని. శంకర్ ఆ దినం నుండి పుంగనూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అతనికి సహాయం గా అతని భార్య అంజమ్మ ఆసుపత్రి నందు ఉంటున్నది. అయితే సోమవారం తను ఇంటికి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తానని ఆసుపత్రి నుండి ఉదయం 4: 30 నిమిషాలకు వెళ్లి తిరిగి ఉదయం 10:30 నిమిషాలకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసిన బెడ్ దగ్గరకు రాగా బెడ్ పైన సెల్ ఫోన్ పెట్టి ఎక్కడికో వెళ్లిపోయాడు అని, అతని భార్య చుట్టుపక్కల వెతికి కనబడకపోవడంతో పోలీసులను ఆశ్రయించిందని, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## నాయుడుపేటలో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం

**- భయంతో పరుగులు తీసిన జనం**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని ఎమ్మార్ టైలర్స్ వీధిలో సోమవారం ఓ ఎలక్ట్రికల్ బైక్ దగ్ధ మయింది. వెంకటేష్ ఎమ్మార్ టైలర్స్ వీధిలోని తన దుకాణం ముందు ఎలక్ట్రికల్ బైక్ నిలిపి దుకాణంలో పనిచేసుకుంటున్నాడు. హఠాత్తుగా ఎలక్ట్రికల్ బైక్ నుండి మంటలు వ్యాపించి బైక్ పూర్తిగా దగ్ధమైంది. అందరూ చూస్తుండగా కాలి బూడిదైంది. దీంతో బైకు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై బండిపెడితే దానికదే అంటుకుపోయిందని తెలిపారు. తనకు న్యాయం చేయాలని కోరారు. కాలుష్యం నివారణ కోసం ఎలక్ట్రిక్ బైక్ కొనుగోలు చేస్తే ఇలా తెచ్చేమో లేదో అలా అలా తగలబడిపోయిందని వాహనదారుడు వాపోయారు.

## గిరిజనులు అభివృద్ధికి నిరంతరం కృషి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి పద్మావతి అతిథి గృహంలో గిరిజన సంక్షేమ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గిరిజన శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు మాసారపు సుబ్బయ్య పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఎం సుబ్బయ్య మంత్రితో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గిరిజనులు సమస్యలపై చర్చించారు. వారి అభివృద్ధికి కృషి చేయాలని మంత్రిని కోరారు.

## నేడు ఎస్వియూ పరిపాలన భవనం ముట్టడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీజీ విద్యార్థులకు శాపంగా మారిన స్వయం ఆన్లైన్ కోర్సులను రద్దు చేయాలని మంగళవారం ఎస్వియు పరిపాలన భవనం ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ కోర్సులతో ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని వాపోయారు. పీజీలో డ్రాప్ అవుట్స్ పెద్ద సంఖ్యలో పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్లైన్ కోర్సులను రద్దు చేయకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# తిరుమలలో ఘనంగా పల్లవోత్సవం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో సోమవారం పల్లవోత్సవం ఘనంగా జరిగింది. మైసూరు మహారాజు జయంతిని పురస్కరించుకుని టీటీడీ పల్లవోత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సహస్రదీపాలంకారసేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఊరేగింపుగా కర్ణాటక సత్రానికి వేంచేపు చేసి మైసూర్ సంస్థానం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, మైసూరు సంస్థానం ప్రతినిధులు స్వామి, అమ్మవార్లకు ఆహ్వానం పలికి ప్రత్యేక హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, నరేష్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు చిత్తూరు జిల్లా జట్ల ఎంపిక

**అండర్ -17 సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా ధీరజ్ దాసరి**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-15, అండర్-17 బాలికల,బాలుర సింగిల్స్-డబుల్ జట్లు అలాగే మెన్, ఉమెన్ సింగల్స్, డబుల్స్‌జట్ల ఎంపిక పోటీలు సోమవారం జరిగింది. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ సెలక్షన్ పోటీలో ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆనందరెడ్డి, కార్యదర్శి పి.రామకృష్ణయ్య, అధ్యక్షుడు కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి సి.హెచ్.కిరణ్ కుమార్, కోశాధికారి జి.శివయ్య ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన ఈపోటీలలో గెలిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలియజేశారు. ఈ పోటీలలో బాలుర అండర్-15 సింగిల్స్ విభాగంలో విన్నర్‌గా ప్రణవ్, రన్నర్‌గా కె.ప్రేమ్ అభినయ్, బాలికల విభాగంలో విన్నర్‌గా పి.కీర్తన, రన్నర్‌గా మన్విత. అండర్-17 సింగిల్స్ బాలురు విభాగంలో విన్నర్‌గా ధీరజ్ దాసరి, రన్నర్‌గా జి.కార్తీక్, బాలికల విభాగంలో విన్నర్‌గా పి.కీర్తన, రన్నర్‌గా ఆర్. మన్విత విజయం సాధించారు. మెన్స్ సింగిల్స్ లో విన్నర్‌గా టీ.ప్రణవ్ సాయి, రన్నర్‌గా డి.ధీరజ్, ఉమెన్ సింగల్స్ విభాగంలోవిన్నర్‌గా సి.జోత్స్న, రన్నర్‌గా కే.సింధు నిలిచారు. బాయ్స్ అండర్-15 డబుల్ విభాగంలో విన్నర్స్‌గా ఏ.కృతికేష్, టీ.మౌనిష్, రన్నర్స్‌గా దేవాన్ష్, షాహీర్లు నిలిచారు. అండర్ 15 గర్ల్స్ డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా ఆయేష్ష అక్షర రమేష్‌గా జీవిత సిరి చందనలు నిలిచారు. అండర్-17 గర్ల్స్ డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా బి.సాన్వి, ఎం.యోషిత నిలిచారు. ఉమెన్స్ డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా సింధు- అఖిలసాయి, రన్నర్స్‌గా లయ-లావణ్య నిలిచారు. అండర్-17 బాయ్స్ డబుల్స్ విభాగంలో విన్నర్స్‌గా జి.కార్తీక్ - ఏ ప్రణవ్, రన్నర్స్‌గా ఏ భగత్ - ఏ హరీష్ విజయం సాధించారు. మెన్స్ డబుల్ భాగంలో విన్నర్స్‌గా ఎన్.సృజన్- ఎన్.అరుణ్, రన్నర్స్‌గా శరత్ - మనోజ్ లు నిలిచారు. ఎంతో ఉత్సాహపూరిత వాతావరణంలో బ్యాడ్మింటన్ జిల్లా సెలక్షన్స్ జరిగాయని, విజయం సాధించిన జట్లకు చిత్తూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అభినందనలు తెలియజేసింది. ఇందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



# రమణీయం... రథోత్సవం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శ్రీవల్లి, దేవసేన సమేత చెంగల్వరాయస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సోమవారం స్వామి వారికి రథోత్సవం నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లను దివ్య ఆభరణాలు, పూమాలికలతో దివ్యాలంకృతులను చేశారు. రథాన్ని అధిరోహించిన స్వామి, అమ్మవార్లను పురవీధులలో ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక సమాజంలో టెక్నాలజీని వినియోగించి ఆర్థిక నేరాలకు మోసాలకు పాల్పడుతున్నారని, వీటిని అరికట్టేందుకు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ డి.ఉమాదేవి తెలియజేశారు. మహిళావర్సిటీ అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డి.ఉమాదేవి ఆధ్వర్యంలో సోమవారం కుడిపట్ల గ్రామ సచివాలయంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా డాక్టర్ బి.ఉమాదేవి హాజరై నేడు ప్రపంచం నిరంతరం నూతన టెక్నాలజీలను అభివృద్ధి చేస్తోంది, దానివల్ల అందరం టెక్నాలజీపై ఎక్కువగా ఆధారపడుతున్నారని దీనివల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. కంప్యూటర్లు, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాలను వినియోగించి వ్యక్తిగత ఆర్థిక లేదా భద్రత పరమైన మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా షిప్పింగ్ బ్యాంకింగ్ మోసాలతో సైబర్ నేరాగాళ్లు దోచుకుంటున్నారన్నారు. సైబర్ నేరాలను అరికట్టేందుకు ఈమెయిల్ ద్వారా వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని సూచించారు. బ్యాంకింగ్ వ్యక్తిగత లావాదేవీలను అప్పుడప్పుడు గమనించాలని, అనుమానస్పద విషయాలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయనన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర మునెమ్మ, సచివాలయ మహిళా పోలీసు శ్రీలక్ష్మి, మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్టు అసిస్టెంట్ డాక్టర్.ఎం.ఇంద్రాణి స్వయం సహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


# 9మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**16 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా బాలపల్లి ఫారెస్ట్ రేంజ్‌లో 9మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయడంతో పాటు, వారి నుంచి 16 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం ఉదయం స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో రైల్వే కోడూరు సబ్‌కంట్రోల్ ఆర్ఐ కె.కృపానందకు చెందిన ఏఆర్ ఎస్ఐ ఎన్.బాలచెన్నయ్య టీమ్ స్థానిక ఎఫ్బీఓ సుబ్బలక్ష్మి కలిసి దేశెట్టిపల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కూంబింగ్ చేస్తూ బాలపల్లి అటవీప్రాంతం చేరుకున్నారు. అక్కడ కొందరు వ్యక్తులు రెండు కార్లతో కనిపించారు. వారిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు చుట్టుముట్టగా వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు 9మందిని పట్టుకోగలిగారు. వారిని నంద్యాల, అన్నమయ్య జిల్లాలు, కర్నాటక కు చెందిన వారిగా గుర్తించారు. వాహనంలో లోడ్ చేసిన 16ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా వారిని డీఎస్పీలు వి.శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్‌లు విచారించారు. ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## 25 వరకు వ్యవసాయ డిప్లమా కోర్సుకు వెబ్ ఆప్షన్ నమోదు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చర్, డిప్లమా కోర్సులలో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 25 వరకు వెబ్ ఆప్షన్ నమోదు పొడిగించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.సుమతి తెలిపారు. ఈ ఏడాది అగ్రికల్చర్ డిప్లమా కూర్చులలో ప్రవేశానికి అనుమతించామని, కావున డిప్లమా కళాశాల విద్యార్థులు 2025-26 సంవత్సర ప్రవేశానికి ఆన్లైన్ లో వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించామన్నారు. వివరాలకు వర్సిటీ వెబ్సైట్ నుంచి పొందాలన్నారు.

## స్వయం కోర్సును రద్దు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీజీ విద్యార్థులకు శాపంగా మారిన స్వయం కోర్సులను వెంటనే రద్దు చేయాలని గిరిజన నవ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పాలిత్య శివశంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఆన్లైన్ కోర్సులు ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడుతున్న వీసీ చాంబర్ ముట్టడికి గిరిజన నవ సమాజ విద్యార్థి విభాగం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. స్వయం కోర్సు వల్ల ఎంతోమంది పిజి విద్యార్థులు డ్రాప్ అవడంతో అడ్మిషన్ కోల్పోతున్నారని మండిపడ్డారు. ఇలాంటి కోర్సులను రద్దు చేసేంతవరకు దశలవారీగా ఉద్యమాలు చేపడతామని తెలియజేశారు. నేడు పరిపాలన భవనం ముట్టడికి విద్యార్థులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. సోమవారం వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయం లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం భారత ప్రభుత్వం పౌరులకు సమాచారాన్ని పొందే హక్కు చట్టాన్ని కల్పించిందన్నారు. దీని ద్వారా పౌరులు ప్రభుత్వ కార్యాలయాల నుండి ఏదైనా సమాచారాన్ని అభ్యర్థించవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో ఏవో నాగమణి, ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో కోదండరామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారిని వనిత, ఏపిఎం పరుశు రామిరెడ్డి, ఏపీవో మీనా కుమారి, పంచాయతీరాజ్ మధుసూదన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, హౌసింగ్ ఏఈ పృథ్వి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఔషధ అభివృద్ధిలో క్లినికల్ ఫార్మకాలజీ కీలకం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** డ్రగ్ డెవలప్మెంట్, ఔషధ అభివృద్ధిలో టెక్నికల్ ఫార్మాకాలజీది కీలకమని బివన్ మెడిసెన్స్ డైరెక్టర్ నాగేశ్వర్ ఆర్.బుద్ధ తెలిపారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో సోమవారం క్లినికల్ ఫార్మకాలజీ ఇన్ డ్రగ్ డెవెలప్మెంట్ అనే అంశంపై జాతీయ వర్కషాప్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా స్విట్జర్లాండ్ కి చెందిన నాగేశ్వర్ ఆర్. బుద్ధ హాజరై ప్రసంగించారు. ఔషధం శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది, ప్రవేశించిన తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందని అంచనా వేయిడంలో క్లినికల్ ఫార్మకాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఔషదాలు ప్రీ క్లినికల్ విభాగంలో విఫలమవుతున్నాయని, క్లినికల్ ఫార్మకాలజీ ద్వారా క్లినికల్ దశకు ఔషధాలు చేరుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్వేటినగరం డిప్యూటీ తాసిల్దార్‌గా లోకేష్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం డిప్యూటీ తహశీల్దార్ జి.లోకేష్ పదవి బాధ్యతలు సోమవారం చేపట్టారు. గతంలో పనిచేస్తున్న త్యాగరాజు ఎస్ఆర్ పురం బదిలీ కావడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. బదిలీపై వెళ్లిన త్యాగరాజును తాసిల్దార్ నాగరాజు మరియు సిబ్బంది ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసన



**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం సాయంకాలం ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ, బైరెడ్డి పల్లి కృష్ణమూర్తి, మాజీ ఎంపీ రెడ్డప్ప ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అదేవిధంగా ఏ పార్టీలో ఉన్న అధికారం శాశ్వతం కాదన్నారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించక తప్పద అన్నారు. ఈవీఎంల ద్వారా కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కూటమి ప్రభుత్వం వెంటపడతామన్నారు. వైయస్ ఆర్సీపీలో కీలక నేతల పైన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, ప్రహల్లాద, మురళీకృష్ణ, చెంగారెడ్డి, మండి సుధా, రహీం ఖాన్, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, రవి, రఘునాథ్, నరేష్, హేమంత్, నవీన్, జగన్మోహన్ రెడ్డి, రాజారెడ్డి, మల్లికా రంగనాథం, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటలో అధ్వాన్నంగా ఆర్ అండ్ బి రహదారులను బాగుచేయండి

**- మంత్రి బిసికి వినతి పత్రం అందజేసిన టీడీపీ నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి**



**కోట, మేజర్‌న్యూస్:** గూడూరు - తూపిలిపాలెం వయా వరంగలి క్రాస్ రోడ్, నిరువుపల్లి కొత్తపాలెం కు సంబంధించిన చిల్లకూరు మండలం పల్లమాల నుంచి కోట పట్టణం మీదుగా వాకాడు మండలం తూపిలిపాలెం వరకు 200 కోట్ల రూపాయలు తో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రహదారులు మధ్యలో ఆపివేయడం తో అధ్వాన్నంగా మారాయి అనీ వెంటనే సదరు రోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల మంత్రి బిసి జనార్ధన్ రెడ్డిని టీడీపీ నేత, మాజీ ఏం పి పి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం చిల్లకూరు మండలం, బుధనం జాతీయ రహదారి వద్ద నున్న A5 హెూటల్ కురోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు మంత్రి కి ఘన స్వాగతం పలికారు. అనంతరంమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి నీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తో కలిసి వినోద్ కుమార్ రెడ్డి లు కలిసి ఆర్ అండ్ రోడ్లు బాగుచేయాలనీ వినతిపత్రం అందజేసి వివరాలు తెలియజేసారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట లోని నల్లప రెడ్డి జగన్మోహన్ రెడ్డి ఇంటి మీదుగా నెల్లూరుపల్లి కొత్తపాలెం వల్లిపేడు కు వెళ్లే రోడ్డు, దాదా రాయి గుంట నుండి తుపిలి పాళెం కు వెళ్లే రోడ్డు పనులని కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేయగా రోడ్డు పూర్తిగా దెబ్బతిని రహదారి పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షం పడితే గుంతల్లో నీరు చేరడంతో దారి కనబడక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా కల్వర్టులకు పైపులు వేయగా పోసిన మొరం కుంగిపోయి రహదారి అగాధం గా మారింది. ఈ మధ్యలో రహదారి బాగులేక బస్సులు కూడా నడవని పరిస్థితి ఎదురైందనీ తెలిపారు. కోట మండల కేంద్రమే కాకుండా వ్యాపారి కూడలి కూడా కావడంతో నిత్యం దాదాపు 40 గ్రామాల ప్రజలకు ప్రయాణం కష్టతరంగా మారింది. ఈ దారి సక్రమంగా లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడే పరిస్థితులు నెలకొన్నాయి. . నిత్యం వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ ప్రధాన రహదారి చింద్రం కావడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో రవాణా కష్టంగా మారుతోందని, ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాల పాలవుతున్నారని ప్రయాణికులు పేర్కొంటున్నారు. రోడ్డుకు కొత్త రూపు వస్తుందనే ఆశతో ఉన్న మండల ప్రజలకు నిరాశే ఎదురౌతుంది. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ ఇష్టారీతిన పనులు చేసి వదిలేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ మంత్రి తక్షణమే చర్యలు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రయాణం సాగేలా చూడాలని వినోద్ కుమార్ రెడ్డి కోరారు.

## రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి అరెస్టు రాజకీయ కుట్రలో భాగమే

**- వైసిపి మండల అధ్యక్షుడు శేఖర్ రాజు**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మద్యం కుంభకోణం లో ఎంపీ వెంకట మిథున్ రెడ్డి పాత్ర ఉందని ఆరోపిస్తూ సిట్ అధికారులు అరెస్టు చేసిన విషయం విధితమే ఇందుకు నిరసనగా సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వైకాపా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటినుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం పైన కక్ష సాధింపు చేస్తున్నారని విమర్శించారు ఇందులో భాగంగానే మద్యం కేసులో అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు ఇలాంటి చర్యలు ప్రభుత్వం మానుకోవాలని అన్నారు ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఇకపై ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని అన్నారు ఇటీవల బంగారు పాల్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వచ్చిన సందర్భంలో రైతులు ప్రజలు అధిక సంఖ్యలో నీరాజనాలు పలికారని రాబోయే కాలంలో వైసిపి మరింత పుంజుకుంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు ఇకనైనా కూటమి ప్రభుత్వం రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై కేసులు బనాయించడం మానుకోవాలని అధికారం శాశ్వతం కాదు కూటమి నాయకులు గుర్తుపెట్టుకోవాలి చర్యకు ప్రతిచర్య తప్పనిసరిగా ఉంటుంది, అరెస్టులు చేసిన కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదు. ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను గాలికి వదిలేసిన టిడిపి నాయకులు, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలుపరచడంలో నిమగ్నమైనారని మండిపడ్డారు. ఎల్లకాలం ఒకే లాగా ఉండదని, నేడు అధికారం మీ దగ్గర ఉన్న ఒకరోజు అది మీకు దూరం అవుతుంది ఆ రోజు మీ పాపం పండుతుందని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండే పెద్దిరెడ్డి కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేస్తూ, తప్పుడు కేసులు బనాయించి పైశాచిక ఆనందాన్ని కూటమినేతలు పొందుతున్నారన్నారు. మదనపల్లి ఫైల్స్ కేసు, అటవీ భూమిని ఆక్రమించిన కేసు, నేపాల్ కు ఎర్రచందనం పంపిస్తున్నారని ఇలా అబద్ధపు మాటలు, కేసులు బనాయించి అవి ఏవి నిలబడవకపోవడంతో నేడు లిక్కర్ స్కామ్ అనే ఒక ఉచ్చు పన్నీ వాటిలో మిథున్ రెడ్డిని కావాలనే ఇరికించాలని చూస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ్ వర్మ రాష్ట్ర రైతు విభాగ ఉపాధ్యక్షులు చందు రాజు చిత్తూరు జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి తౌకిరా?న్ జిల్లా యూత్ వింగ్ మెంబర్ టీ దొరబాబు వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి మండల యూత్ ఉపాధ్యక్షులు ధన శేఖర్ యాదవ్ కోఆప్షన్ ఢిల్లీ బాబు ముని కృష్ణయ్య శ్రీనివాసులు రాజా రత్నం రెడ్డి మున్నా శివ మొదలియార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ వైకాప నాయకులు




**గూడూరు, మేజర్‌న్యూస్:** వైకాప నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం సాయంత్రం గూడూరులోని ఎంఎల్సి కార్యాలయంలో నాయకులు కరపత్రాలు పుచ్చుకుని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి మేరుగ మురళీధర్ మాట్లాడుతూ పాలనలో చితికలపడి తప్పుడు కేసులతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు ఆరోపించారు. ఇచ్చిన హామీలు ఒక్కటీ పూర్తిగా అమలు చేయడం లేదని అరకొర చేస్తూ ప్రజలు మభ్య పెడుతున్నట్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైకాప నాయకులు యద్దల మధుసూదన్‌రెడ్డి మలు విజయ్‌కుమార్‌రెడ్డి, రాదారెడ్డి, దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, శారదమ్మ నందవరం సుబ్బారావు, చక్రపాణిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గూడూరు వంతెన నిర్మాణంపై ఫిర్యాదు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండు పట్టణాలను కలిపే విధంగా మంజూరు చేసిన పై వంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. 2014-19లో మంజూరై కొద్ది మేర పనులు చేసిన ప్రభుత్వం తిరిగి జగన్‌రెడ్డి ఐదు సంవత్సరాల నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమైనా పై వంతెన నిర్మాణం పూర్తి గూడూరు ఒకటవ రెండవ పట్టణ ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంటా శ్రీనివాసులురెడ్డి, గుంటమడుగు సుబ్బరామరాజు, వేమయ్య, రాపూరు బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# పచ్చరొట్ట పైరును వాడటం ద్వారా ఎరువుల ఆదా

## జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పచ్చ రొట్టె ఎరువులు జీవన ఎరువులు వినియోగించడం ద్వారా 25% ఎరువులు ఆదా అను పోస్టర్ను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వ్యవసాయ శాఖ అధికారులు తో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చి రొట్ట ఎరువులు వర్షానికి యుందు పోడి విత్తనాలు విత్తడం ద్వారా నేలలో సూక్ష్మజీవులు పెరిగి జీవరసాయన చర్యలు జరిపి నేల సారం పెరుగు తుందని, భూమి లోతుల్లో ఉన్న పోషకాలను ఉపరితలానికి తీసుకొచ్చి పంట మొక్కలు వాటిని వినియోగించుకునేలా మారుస్తాయని అన్నారు. రసాయన ఎరువులు వినియోగాన్ని 25 శాతం తగ్గించి తద్వారా సాగు ఖర్చులు తగ్గిస్తుందని తెలిపారు. పచ్చి రొట్ట ఫైర్లు - జీలుగ, జనము, పిల్లి పెసర విత్తనాలను రైతు సేవా కేంద్రాల వద్ద 50% రాయితీతో అందిస్తున్నారన్నారు. జీవన ఎరువులు పంట దిగుబడి పెంచడానికి- నేల ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి ఉపయోగిస్తారన్నారు. ఇవి రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా ఉంటాయని పర్యావరనానికి హాని కలిగించవని అన్నారు.జీవన ఎరువులు వినియోగిస్తే 10 శాతం రసాయన ఎరువులు ఆదా చేయవచ్చునన్నారు. నత్రజని ఎరువులు -రైజోబియం అజటోబాక్టర్ అజోస్పైరిల్లం, అజోల్లా మొదలగునవి వాతావరణంలో వున్న నత్రజనిని నేలలోకి చేర్చి మొక్కకు ఉపయోగపడేలా చేస్తాయన్నారు. కావున జిల్లాలోని రైతులందరూ పచ్చ రొట్ట ఎరువులను మరియు జీవన ఎరువులను రైతు సేవా కేంద్రాల వద్ద రాయితీతో కొనుగోలు చేసి వినియోగించిన ఎడల పోషక విలువలు కలిగిన పంటలను పండించడమే కాకుండా పర్యావరణానికి మేలు చేసిన వారు అవుతారని కోరారు.

# మాల మహానాడు నూతన కమిటీ ఏకగ్రీవం

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మాల మహానాడు మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు రాయల సీమ జోన్ అధ్యక్షులు కెళవాతి సుబ్రమణ్యం, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తిరువలళప్ప,మండల అధ్యక్షులుగా మంజునాథ్,ప్రధాన కార్యదర్శి రామచంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బెరపల్లి గ్రామానికి చెందిన గుమ్మేపల్లి జయరాం, చెక్కల నాగార్జున, కార్యదర్శిగా సత్యసాయి కుమార్ , శివయ్య , కోశాధికారిగా కృష్ణమూర్తి, , చిన్న రెడ్డప్ప, సలహాదారులుగా రంగప్ప, సోము, యువత అధ్యక్షులు గా చలమంగళం వెంకటేష్ యువత ప్రధాన కార్యదర్శి గార్గేయి, కార్యవర్గ సభ్యులుగా రేనన్న, మీసాల జయప్ప, గంగులప్ప, కేశవులు, నాగరాజ, శివ, కాంతమ్మ, వినోద్,కృష్ణప్ప ,నగేష్ భార్గవ,వసంతమ్మ, సురేంద్ర,గంగాధర్ టీ రెడ్డప్ప, చంగలరాయప్ప ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.



# బలిజభవన్ కోసం సీఎంకు వినతి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుపతి పర్యటనలో భాగంగా తిరుపతి ఎయిర్పోర్టు నందు జనసేన నేత మరియు బలిజసేన రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ కలసి తిరుపతి లోని బలిజభవన్ నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాయల సీమలో బలిజలు ఎక్కువగా ఉన్నారని అందులో తిరుపతిలో అధిక సంఖ్యలో బలిజలు ఉన్నారని వారి కోసం బలిజభవన్‌ను నిర్మించాలని కోరడమైందని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ రాబోయే కాలంలో త్వరలో నిర్మాణం చేపడదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు, హస్తకళల ఛైర్మెన్ డా:పసుపులేటి హరిప్రసాద్,జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి,తమ్మినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: డీఎస్పీ

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు సైబర్ నేరాలపట్ల పూర్తి స్థాయిలో అవగాహనతో పాటు అప్రమత్తంగా ఉండాలని రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు. సోమవారం రేణిగుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. వీటితో పాటు బాలల రక్షణ మొదలగు అంశాలైన గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ లాంటి బాలల రక్షణ గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ఉగ్గుమూడిలో టిబీ ముక్త్ భారత్ అభియాన్

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఉగ్గు మూడి పంచాయితీ లో సోమవారం ఇంటెన్సిఫైడ్ టీబి. ముక్త భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉగ్గు మూడి గ్రామస్తులకు టి బి.వ్యాధిలో కనిపించే లక్షణాలు ఏ విధంగా ఉంటాయి అనే దానిపై పెర్నాడు. పిహెచ్చి టిబి. సూపర్ వైజర్ బాలమ్మ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీ బి. సోకిన వాళ్ళకు దగ్గు, రాత్రి పూట జ్వరం, గళ్ళలో రక్తం రావడం, బరువు తగ్గటం, ఆకలి సరిగా లేక పోవడం, శ్వాస తీసుకు పోవడం,అంతే కాకుండ ఘగర్ ఉన్న వాళ్ళకు. ఈ లక్షణాలు ఉంటాయి. వీరు పరిక్షలు, అనంతరం వారికి ఉచితంగా 6 నెలల పాటు మందులతో పాటు నెలకు 1000 రూ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వీరితో పాటు వైద్య సిబ్బంది. కిరణ్, ఏఎన్ఎం.లు 104 సిబ్బంది ఆశాలు, పాల్గొన్నారు. కోసమెరుపు లో భాగంగా పెర్నాడు. పిహెచ్‌కి సంబంధించిన డాక్టర్ ఐ. రమణయ్య 10 4 వైద్య సేవలకు రాక పోవడంతో ఆ గ్రామంలోని పేదలు మీలో డాక్టర్ ఎవరు అంటూ అడుగ డంతో ఆ సిబ్బందికి దిక్కు తోచని స్థితిలో పడ్డారు.




# అంగన్వాడి సేవల్లో ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలి : సిపిఎం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న టేక్ హెూమ్ రేషన్‌కి సంబంధించిన సేవలో లబ్ధిదారుల ముఖ గుర్తింపు విధానాన్ని రద్దు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు సిపిఎం మండల కార్యదర్శి రమేష్ కోరారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట పలు డిమాండ్లపై సిపిఎం ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన చేశారు. రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ లబ్ధిదారులకు ముఖ ఆధారిత ఆధారంగా టేక్ హెూమ్ రేషన్ ఇవ్వడంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో రిపోర్టింగ్ డిజిటలైజేషన్ అమలుకు ముందే లాప్టాప్,కొత్త మొబైల్ ఫోన్లను పంపిణీ చేయాల్సి ఉందన్నారు.ఇందుకు తగ్గట్టు అంగన్వాడీ కేంద్రాల్లో ఉచితంగా వైఫై కనెక్షన్ అందుబాటులో ఉండేటట్టు చూడాలన్నారు. లేదంటే డేటాకు సరిపడా నగదును చెల్లించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు నిర్మల, శాంతి, ఇందిర, భువన, సుదర్శని, ప్రమీల, దివ్య, మంజుల, గౌరీ పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమావేశం

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు సోమవారం బిఎల్ఓ లతో ఎంఆర్ఓ సురేష్ బాబు సమావేశం నిర్వహించారు. ఎంఆర్ఓ మాట్లాడుతూ నగరంలో 274 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 90 పోలింగ్ కేంద్రాల్లో 1200కు పైన ఓటర్లు కలిగి ఉన్నారని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1200 ఓట్లు కంటే ఎక్కువ ఉంటే సమీపంలోనే మరో పోలింగ్ కేంద్ర ఏర్పాటు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాల వివరాలు అందరూ పరిశీలించి అభిప్రాయం తెలపాలన్నారు. ఒకే కుటుంబంలోని వారి ఓట్లు ఒకే కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో బిఎల్ఓలు పాల్గొన్నారు.



# జిల్లా బీజేపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పెద్ద మఠం బాబు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన పెద్ద మఠం బాబుని చిత్తూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించి నట్లు సోమ వారం జిల్లా అధ్యక్షులు జగదీశ్ నాయుడు తెలిపారని పట్టణ అధ్యక్షులు జగదీష్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. బిజెపి నాయకులు పెద్ద మఠం బాబుకు అభినందనలు తెలిపారు.



# హరిహర వీరమల్లు సక్సెస్ కావాలని శ్రీవారికి మొక్కులు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** హరిహర వీరమల్లు సినిమా భారీసక్సెస్ సాధిస్తుందని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో హరిహర వీరమల్లు ఘన విజయం అందుకోవాలని అలిపిరి శ్రీవారి పాదాల వద్ద సోమవారం సాయంత్రం కొబ్బరి కాయలు కొట్టి శ్రీవేంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసైనికులు మొక్కుకున్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ అయ్యాక విడుదల అవుతున్న తొలి చిత్రం హరిహర వీరమల్లు అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈ సినిమా ద్వారా గొప్ప మెసేజ్ ప్రజలకు పవన్ కళ్యాణ్ ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. జన శ్రేణులతో పాటు మెగా ఫ్యాన్స్ సినిమా సక్సెస్‌లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. రాజకీయాల్లోకి వచ్చాక సినిమాలు తగ్గించుకున్నప్పటికి పవన్ కళ్యాణ్‌కు ఫ్యాన్స్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కార్పొరేటర్లు సీకే రేవతి, దూది కుమారి, శైలజ, యాదవకృష్ణా, దూది శివ, ఆకేపాటి సుభాషిణి, డాక్టర్ ఆకుల వనజ పాల్గొన్నారు.



# మద్యం కుంభకోణంలో శ్రీకాళహస్తి ఫైల్స్

- శ్రీకాళహస్తి తెలుగుదేశం నేత డా.యం.ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశలువారీగా మద్యనిషేధం అమలులోకి తీసుకువస్తామని ఎన్నికలు ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ప్రైవేటు మద్యం దుకాణాలను రద్దు చేసి, మొత్తం రిటైల్ వ్యాపారాన్ని ఏపీ ఎస్ బి సిఎల్ ద్వారా కేవలం నగదు లావాదేవీలు మాత్రమే జరిపి భారీ దోపిడీకి పాల్పడిన మద్యం కుంభకోణంలో శ్రీకాళహస్తి ఫైల్స్ కు స్థానం ఉండొచ్చని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. మద్యం కుంభకోణంపై నమోదు చేసిన క్రైమ్. నెం. 21/2024 , సిఐడిఎపిఎస్ మంగళగిరిలో ఏ10 నిందితుడిగా పేర్కొన్న శ్రీకాళహస్తి వాసి యస్కే సైఫ్ అహ్మద్ ను మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డికి పరిచయం చేసిన శ్రీకాళహస్తి డాన్ ఎవరు కుంభకోణంలో ఆయన పాత్రపై కూడా సిట్ దృష్టి పెట్టాలని సూచించారు. 2020 వ సంవత్సరంలో కరోనా విజృంభిస్తున్న వేళ మద్యం విక్రయాలను ఎక్కడా అవరోధాలు లేకుండా చేసి, విచ్చలవిడిగా మద్యం వ్యాపారం చేయించడం ద్వారా ప్రజల ప్రాణాలకు గ్యారంటీ లేకుండా చేసిన యమదూత జగన్ రెడ్డి అని ఆరోపించారు. అదే సమయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న మద్యం విక్రయశాలల్లో ఉన్న లక్షలాది రూపాయలు మద్యం స్టాక్ పక్కదారి పట్టడం, దానిని ఎలుకలు, పందికొక్కులు తాగేశాయని చెప్పి కనీస విచారణ కూడా లేకుండా చేసిన సంఘటనపై సిట్ దర్యాప్తు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు డిజిటల్ చెల్లింపులను నిషేధించి, కేవలం నగదు లావాదేవీలనే అనుమతించడం వలన గత వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన 99,413 కోట్ల అమ్మకాల్లో 99.38% నగదు రూపంలోనే జరిగాయి. ఇలా చేయడం వల్లనే మద్యం సరఫరా కంపెనీలు నుండి సుమారు 3,200 కోట్లు రూపాయలు ఆర్గనైజ్డ్ దోపిడీకి జగన్ రెడ్డి బృందం పాల్పడ్డారని ఆరోపించారు.దర్యాప్తు పూర్తయ్యే సరికి ఈ లెక్క మరింత పెరిగే అవకాశం వుందని పేర్కొన్నారు.తమకు అనుకూలమైన డిస్టిలరీలు నుంచి సరఫరా అయిన ప్రతి మద్యం కేసుకు, దాని రకాన్ని బట్టి 150 నుంచి 600 వరకు లంచం/కిక్‌బ్యాక్‌గా వసూలు చేశారని, లిక్కర్ కొనుగోలు మరియు అమ్మకాల పద్ధతి మార్చడం వల్ల ప్రభుత్వం 18 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం నష్టపోయినట్టు లెక్కగట్టారు. ఈ స్కామ్ కేవలం ఆర్థిక నేరంగా మిగిలిపోలేదని, ప్రభుత్వం ప్రోత్సహించిన నాసిరకం "జె-బ్రాండ్ల"లో హానికరమైన రసాయనాలు ఉన్నాయని, వాటి వినియోగం వల్ల ప్రజారోగ్యం తీవ్రంగా దెబ్బతిన్నదనడానికి అనేక మరణాలు, అనారోగ్యాలు ఉదాహరణలుగా వున్నాయి.ఆరోగ్య శాఖ నివేదిక ప్రకారం, 2019-24 మధ్య కాలంలో మద్యం సంబంధిత కాలేయ, మూత్రపిండాల వ్యాధుల కేసులు 100 శాతం పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమం. అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకుడు బీమాల భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** దశాబ్దాల తరబడి భూములు సేవ చేసుకుంటున్నా ఎల్లంపల్లి ఎస్టీ కాలనీవాసులకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా పార్టీ కార్యదర్శి రాయప్పనేని హరికృష్ణ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే ని పురస్కరించుకొని ఎల్లంపల్లి ఎస్టీ వాసులతో కలిసి సిపిఐ నాయకులు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ మండలంలోని ఎల్లంపల్లి గిరిజనులు గత 23 ఏళ్ళుగా సాగు చేస్తున్న భూములకు పట్టాలు మున్నూరు చేయకపోవడం దారుణమన్నారు. ఇండ్ల స్థలాలు, స్మశానానికి స్థలం లేక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గిరిజనుల సమస్యలను వివరిస్తూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ స్పందిస్తూ త్వరలో సర్వే చేసి సాగుభూములకు పట్టాలు అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. కాలనీలో ఉన్న ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో , కార్యదర్శి వర్గ సభ్యులు పాటూరు వెంకటరత్నం, రామిశెట్టి వెంకయ్య జిల్లా కమిటీ సభ్యులు జాకీర్, కృష్ణమూర్తి, ఎల్లంపల్లి పోరాట కమిటి అధ్యక్షుడు బత్తెయ్య, కార్యదర్శి చెంగల్రాయులు, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రదోష పూజకు ఉచితంగా ఆటో సౌకర్యం

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం నగరం చెరువు వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సదాశివ స్వామి ఆలయం నందు మంగళవారం ప్రదోషో పూజ సందర్భంగా ఆలయమునకు వచ్చు భక్తులకు ఆలయ కమిటీ ఉచిత ఆటో సౌకర్యం కల్పించబడును ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల యొక్క సౌకర్య కోసరం స్థానిక శివాలయం రోడ్డు నుంచి ఆలయం వరకు ఉచితంగా ఆటో సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటల నుండి శివాలయం వీధి నందు ఆటో వేచియుండును అదేవిధంగా ఆలయమునందు దేవదేవునికి రుద్రాభిషేకం 4 గంటల నుండి జరుగును భక్తులు విరివిగా పాల్గొని అభిషేకమునకు తమకు తోచిన పాలు పెరుగు తేనె నెయ్యి సుగంధ ద్రవములు పండ్లు వారి తోచినవి అభిషేకముకు ముందు ఆలయమునందు ఇవ్వవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నాం సాయంత్రం 4:30 నుండి 6:30 వరకు ప్రదోషం పూజ జరుగును భక్తులు విచ్చేసి తీర్థ ప్రసాదములు దేవుని ఆశీర్వాదం పొందవలసిన ఆలయ కమిటీ కోరి ప్రార్థిస్తున్నాం.

## ప్రతి సమస్యను పరిష్కరిస్తాం 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్



**కుప్పం మేజర్ న్యూస్:** కుప్పం పట్టణం షికారి కాలనీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని 11వ క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్ ప్రజలకు హామీ ఇచ్చారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 11వ క్లస్టర్ పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం 12వ వార్డు పరిధిలో స్థానిక టిడిపి అధ్యక్షులు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 11వ క్లస్టర్ ఇంచార్జ్ ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలుగు తమ్ముళ్ల దృష్టికి తీసుకువచ్చారు. స్థానికంగా ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. గత టిడిపి హయాంలో రోడ్డుకు అడ్డంగా మురుగునీటి కాలువ నిర్మించారని, అనంతరం అధికారం చేపట్టిన వైసిపి రోడ్డు పనులు చేపట్టక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న మురుగు నీటి కాలువలో పడి స్థానికులు గాయాల పాలైన సందర్భాలు లేకపోలేదని, సమస్యకు పరిష్కారం చూపాలంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై స్పందించిన 11వ క్లస్టర్ ఇంచార్జి సమాజానికి గుర్తై నడవడానికి వీలు కానీ పరిస్థితిలో ఉన్న బాధితున్ని పరామర్శించారు. స్థానికుల సమస్యలను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబుల సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రైతు విభాగ అధ్యక్షుడు, గంగా భవాని కో బూత్ ఇన్చార్జి, ప్రధాన కార్యదర్శి నవీన్, కె ఎస్ ఎస్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

### మన్నారు పోలూరు పల్లె వీధిని

## పట్టించుకోండి సారూ..

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం లోని మన్నారు పోలూరు గ్రామంలో ని పల్లె వీధిలో సరైన డ్రైనేజీ కెలువులు, నీటి కొళాయిలు, లేక ప్రజలు సమస్యలతో అల్లాడు తన్నారని సో మవారం సూళ్ళూరుపేట భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తిరాల కిరణ్ ఆధ్వర్యం లో పురపాలక సంఘం కమీషనర్ కె. చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. సమస్యలు స్వీకరించిన కమీషనర్‌స్పందిస్తూ పల్లె వీదిలో కాలువులు, డ్రి నేజి కాలువులు నిర్మిస్తామని చెప్పారు.



## తెదేపా ప్రభుత్వంలోనే బలిజలకు న్యాయం

జనాభా దామాషా ప్రకారం
బలిజలకు రాజకీయ అవకాశం ఇవ్వాలి
నియోజకవర్గ బలిజ సంఘం అధ్యక్షులు గోపీనాథ్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ, అభివృద్ధి సాధ్యమని కుప్పం నియోజకవర్గం శ్రీ కృష్ణ దేవరాయల బలిజ సంఘం అధ్యక్షులు గోపీనాథ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ లోనే బలిజలకు న్యాయం జరుగుతుందని గతంలో బలిజలను గుర్తించి బలిజ సంఘం అభివృద్ధికి 2.46 సెంట్ల స్థలంను ఇచ్చింది.. ఇప్పుడు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 30 లక్షలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కుప్పం బలిజ కులస్తులు అందరూ ఎప్పుడూ రుణపడి ఉంటామని గోపీనాథ్ పేర్కొన్నారు.బలిజ సంఘం స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పి.ఎస్.మునిరత్నంలకు బలిజ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ...మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో నియోజకవర్గ బలిజలు కీలక పాత్ర పోషించారు అన్నారు. జనాభా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో మరింత ప్రాధాన్యం కల్పించాలి అని పేర్కొన్నారు.జనాభా అధికంగా ఉన్న మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో అన్ని విధాల వెనుకబడి ఉన్న వారికి కాపు కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి ఆదుకోవాలని ఆయన కోరారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు 5 శాతం రిజర్వేషన్ కాపులకు కేటాయిస్తే..జగన్ సర్కారు వచ్చిన వెంటనే కాపులకు ప్రత్యేకంగా కేటాయించిన రిజర్వేషన్ ఎత్తేయడంతో కాపు, బలిజ విద్యార్థులు, యువత విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోయేలా చేశారని విమర్శించారు. గత ఐదేళ్లలో బలిజ కులస్తులకు గోరంత మేలు కూడా చేయలేదని అన్నారు.అందుకే జగన్ సర్కార్ కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు.

## బాధిత కుటుంబానికి ఎస్పీ ఆర్థిక సాయం

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** కానిస్టేబుల్ కుటుంబానికి చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ సోమవారం ఆర్థిక సాయం అంద జేశారు. ఎస్ఆర్.పురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ప్రదీప్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భార్య భువనేశ్వరికి ఐడి ఆర్ఎఫ్ ఫండ్ నుంచి లక్ష రూపాయల చెక్కును ఎస్పీ మణికంఠ అంద జేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు.



## పబ్లిక్ హెల్త్ కార్మికురాలు మృతికి నివాళి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో రెగ్యులర్ పబ్లిక్ హెల్త్ కార్మికురాలుగా విధులు నిర్వహి స్తున్న పద్మావతి మృతికి నగర కమిషనర్ వి.నరసింహా ప్రసాద్, ఎంహెచ్వో డా.పి. లోకేష్‌లు నివాళులు అర్పించారు. జానకారవల్లి మస్టర్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పద్మావతి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం చిత్తూరు కట్టమంచిలోని మృతురాలి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరపున మట్టి ఖర్చుల కింద రూ.25వేలు మృతురాలు కుమార్తెకు అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, కార్మికులు మృతురాలికి నివాళులర్పించారు.



## పి.జి.ఆర్ఎస్‌లో ఫిర్యాదు... వెట్టి చాకిరిలకు విముక్తి

**రేణిగుంట మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం తారక రామ నగర్ నాగరాజు, చిత్ర అనే దంపతులకు వెట్టిచాకిరి నుండి విముక్తి కలిగించిన రేణిగుంట తాసిల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వెంకటగిరికి చెందిన యానాది నాగరాజు, చిత్ర దంపతులకు రూ.1,30,000 అప్పుగా ఇచ్చి వారిని బానిసలు గా మార్చి పని చేయించుకుంటున్న పి.జి.ఆర్.ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో సంచారం అందు కున్న తాసిల్దార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలం చేరుకొని బానిసలుగా చేసుకున్న బాలకృష్ణా రెడ్డి నుండి వారికి విముక్తి కలిగించి పోలీసులకు సమాచారం అందించి కేసు నమోదు చేయిస్తామని తాసిల్దార్ తెలిపారు.



## మల్లిఖార్జున ఖార్గే జన్మదిన వేడుకలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం కేంద్రంలోని ఏ.పీ.సీసీ అధికార ప్రతినిధి పలమనేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ బి.వి.ఎం శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నాము. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నన్ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రవీంద్రారెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు ఇనాయతుల్లా ఖాన్,బైరెడ్డిపల్లి సీనియర్ నాయకుడు బీజే అనిల్ గౌడ్,జిల్లా కార్యదర్శి ఏకాంబరం, పెద్ద పంజాణి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ కుమార్ గంగవరం మండల అధ్యక్షులు ఇందుకుమార్ పలమనేరు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రహీం ఖాన్ బైరెడ్డిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామప్ప, నాయకులు రాధాకృష్ణ, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## కొలమాసనపల్లిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని కొలమాసనపల్లెలో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయితీలో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో పంచాయితీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీశారు. మాజీ మంత్రి, పలమనేరు శాసన సభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయితీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ వెంకటరత్నం, మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ సర్పంచ్లు సెల్వరాజు, హేమసుందరం, సీనియర్ నాయకులు సెల్వరాజు, వెంకటేశు, షరీఫ్, దేవేంద్ర, మణి, రెడ్డెప్ప పాల్గొన్నారు.



## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు దుర్మార్గం

**వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బిరేంద్ర వర్మ రాజు**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీపెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అరెస్టు దుర్మార్గమైన చర్యగా సత్యవేడు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి బిరేంద్ర వర్మ,సింగిల్ విండో మాజీ చైర్మన్ నిరంజన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకుడు బెల్ట్ రమేష్ తదితరులు అభివర్ణించారు. లిక్కర్ స్కామ్ కేసులో సిట్ బృందం శనివారం నాడు మిథున్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన నేపథ్యంలో వైసిపి నాయకులు ప్రతిస్పందించారు. ఎంపీ మిధున రెడ్డిని లిక్కర్ స్కామ్ కేసులో ఇరికించడంలో ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నట్టు వారు ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారం రాగానే రాష్ట్రంలోని వైయస్ఆర్సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తూ జైలుకు పంపడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించే హక్కు ప్రతి పౌరుడు పై ఉన్నట్టు వారు గుర్తు చేశారు. ఏది ఏమైనా ఇటువంటి అక్రమ కేసులు న్యాయస్థానంలో నిలబడదని, చివరకు ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యంల బయటపడటం ఖాయమన్నారు.



## కూటమి పాలనలో గ్రామాలు అభివృద్ధి

**మండల పార్టీ అధ్యక్షులు పి నాగరాజు నాయుడు**

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు ఏర్పేడు మండలం పెన్నగడ్డం. చెన్నంపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు. బాబునాయుడు, రవి నాయుడు, యూనిట్ సుబ్రహ్మణ్యం యూనిట్, క్రిష్ణప్ప మొదలియార్, సీతాపతి ఆచారి, డాక్టర్ మునెయ్య, దినకర్, శేఖర్, మునిరాజు, హరి, మునికృష్ణారెడ్డి, రోశయ్య, గంగముని, సుందరబాబు ఏకాంబరం, హంస, గణేష్ నాయుడు, చలపతి నాయుడు, క్రిష్ణయ్య, వెంకటముని, మనోహర్‌నాయుడు జయప్రకాష్ నారాయణ, బాలకృష్ణ, బాలాజీ, రాజగోపాల్, మునేశ్వర్, సత్యం, ఉమాశంకర్, సుబ్బు యాదవ్, సుధాకర్ నాయుడు, దినకర్ నాయుడు, మనోహర్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, పెన్నగడ్డం. చెన్నంపల్లి పంచాయతి టీడీపీ నాయకులు పాల్గొన్నారు .



## ప్రజలపై విద్యుత్ బారాలు మోపద్దు

**స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి!**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి పిలుపు**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆదానీ కంపెనీ ప్రయోజనాల కోసమే స్మార్ట మీటర్లను బిగిస్తున్నారని, ప్రజలపై భారాలు మోపే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సోమవారం పలమనేరులోని రాజహంస పంక్షన్ హాల్ లో జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీసభ్యురాలుడి. రమాదేవి, సీపీఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు పిలుపు నిచ్చారు.గత ఎన్నికల సమయంలో లోకేష్ స్మార్ట్ మీటర్లును పగలగొట్టండని పిలుపు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.ఇప్పుడు స్మార్ట్ మీటర్లుపై అధికారంలోకి వచ్చిన తర్వాత నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగావిద్యుత్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా ఈనెల 16 తేదీ నుండి ఆగస్టు 4 తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యతికిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఎం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె డిమాండ్ల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి నాయకులు, మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెంచి పోషిస్తున్నారు. అని ఆరోపించారు.రేషన్ షాపుల్లో ప్రతినెల1తేదీ నుండి15 తేదివరకు సరుకులు పంపిణీ చేస్తామని చెప్పిన ఎక్కడ అమలు కాలేదన్నారు. జిల్లాలో సిపిఎం గుర్తించిన భూసమస్యలపై దళితుల సమస్యలపై మహిళపై జరుగుతున్న అరాచకాలు నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్రన్, ఓబులురాజు, గిరిధర్ గుప్త, షకీలాలతో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడం తగదు



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మద్యం కేసులో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం తగదని రొంపిచెర్ల మండల ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుపై చిచ్చిలివారి పల్లి లో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధం లేని మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేకుండా ఎంపీ ను అరెస్టు చేశారని ఇది హేయమైనచర్య అని అన్నారు. రాష్ట్రంలో గొప్ప ప్రజాదరణ పొందిన మంచి నాయకుడని అన్నారు. ఎంపీ నిధుల ద్వారా అనేక గ్రామాల్లో ప్రజలకు త్రాగునీరు సౌకర్యం అందించాలని తెలిపారు. రాష్ట్రంలో మంచి పేరు ఉన్న నాయకుడిగా ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక టీడీపీ, జనసేన పార్టీలు పచ్చ మీడియా అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఒక మంచి గుర్తింపు నాయకుడిగా ఎదిగారని తెలిపారు. దీనిని జీర్ణించుకోలేని సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నిత్యం పెద్దిరెడ్డి కుటుంబం పై నిత్యం ఆరోపణలు చేయడం, కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం కానీ, తాము కానీ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. తమ ప్రాణం ఉన్నంత వరకు పెద్దిరెడ్డి కుటుంబం కోసం, వైఎస్సార్సీపీ కోసం పనిచేస్తామని చెప్పారు. పీఎల్ఆర్ కంపెనీ ద్వారా వచ్చిన డబ్బులు పేదలకు ఖర్చు చేస్తున్నారే తప్ప, అన్యాయంగా డబ్బులు సంపాదించే ఆలోచన పెద్దిరెడ్డి కుటుంబానికి లేదని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం మీద కేసులు పెడుతున్నారే తప్ప ఇంత వరకు వారిపై పెట్టిన కేసుల్లో తప్పును నిరూపించారని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి కుటుంబం అంటే చంద్రబాబు నాయుడుకు భయమని అన్నారు. అందుకే తప్పుడు కేసులలో భయపెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని అన్నారు. లేకపోతే తీవ్ర పరిమణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ కరీముల్లా, జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ, వైఎస్ఆర్సీపీ నాయకులు సురేంద్ర నాయుడు, కె.రవీంద్రనాథ్ రెడ్డి, మహబూబ్ బాషా, శ్రీనాథ్ నాయుడు, బావాజాన్, ఓబులేసు, సుధాకర్ రెడ్డి, గురు, కిరణ్, మధు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## చట్నా నారాయణ వర్ధంతికి విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌ల అందజేత





**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్వీ యూనివర్సిటీ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ చట్నా రమేష్ అన్నారు. ఆయన తన తండ్రి చట్నా నారాయణ 21వ వర్ధంతి సందర్భంగా రొంపిచెర్ల బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, తెలుగు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వస్తువులను కల్పిస్తున్నదని అన్నారు. దీనిని విద్యార్థులు దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకోవాలని కోరారు. తన తండ్రి చట్నా నారాయణ జ్ఞాపకార్థం మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలను ప్రతి ఏడాది అందజేస్తున్నామని తెలియజేశారు. తాము కూడా ఇక్కడే చదువుకున్నామని, ఉన్నత శిఖరాలను అధిరోహించామని తెలిపారు. విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన పోటీలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మోహన ముని సిద్ధారెడ్డి, డాక్టర్ గురునాథం, రిటైర్డ్ సూపరిండెంట్ నారాయణ, రిటైర్డ్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ రెడ్డి, రిటైర్డ్ మేనేజర్ ప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ జయరామ్ ప్రసాద్, ఎస్ ప్రతాప్, లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మీ, అమర శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం

**శాంతిపురం మేజర్ న్యూస్** శాంతీపురం మండలం మండల పరిషత్ కార్యాలయము నందు సమాచార హక్కు చట్టం 2005 పై మండల పరిషత్ సిబ్బందికి మరియు పంచాయతి కార్యదర్శులకు అవగాహన సదస్సు శ్రీమతి హరిత, న్యాయవాది, కుప్పం మరియు ఎ.పి.ఆర్.కుమార్ ఎంపీడీవో వారి అధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సదస్సు లో పలు అంశాల పై అవగాహన కల్పించినారు మరియు సిబ్బంది అడిగిన పలు సందేహాల పై నివృత్తి చేసినారు. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రజలకు అవసరమైన సమాచారం ఇవ్వడం వలన సకాలం లో న్యాయం అందుతుందని న్యాయవాది గారి తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా వచిన సమాచారాన్ని కోర్టు వ్యాలిడ్ డాకుమెంట్లు గా పరిగణించామని, తెలిపారు. సమాచార హక్కు చట్టం - 2005 గురించి అన్ని కార్యాలయాల లో సమాచారఅధికారుల వివరాల ప్రదర్శించాలని తెలిపారు.

# డ్రగ్ డెవలప్మెంట్‌లో క్లినికల్ ఫార్మకాలజీ కీలకం



**రామచంద్రపురం మేజర్ న్యూస్** ఔషధ అభివృద్ధి లో క్లినికల్ ఫార్మకాలజీ పాత్ర కీలకమని బివన్ మెడిసెన్స్ డైరెక్టర్ నాగేశ్వర్ ఆర్. బుద్ధ తెలిపారు. సోమవారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో. క్లినికల్ ఫార్మా కాలేజీ ఇన్ డ్రగ్ డెవెలప్మెంట్ " అనే అంశంపై జాతీయ వర్క్‌షాప్ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వక్తగా స్విట్జర్లాండ్ కి చెందిన నాగేశ్వర్ ఆర్. బుద్ధ మాట్లాడుతూ ఔషధం శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది, ప్రవేశించిన తర్వాత దాని ప్రభావం ఎలా ఉంటుందని అంచనా వేయిడంలో క్లినికల్ ఫార్మా కాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యిం. నీరంజన్ బాబు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఔషదాలు ప్రీ క్లినికల్ విభాగంలో విఫలమవు తున్నాయని, క్లినికల్ ఫార్మా,కాలజీ ద్వారా క్లినికల్ దశకు ఔషధాలు చేరుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో గ్రామాల అభివృద్ధి



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనలతో తాటిపర్తి పంచాయతీ మల్లిగుంట, తాట్టి పర్తి, కల్లిపూడి గ్రామాలులొా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో తట్టంబేడు మండల అధ్యక్షుడు ఆర్. మునిరాజానాయుడు, రాష్ట్ర కార్యదర్శి చలపతి నాయుడు, క్లస్టర్ కో- కన్వీనర్ వెంకటాచలం, యూనిట్ ఇన్చార్జి లు లెక్కల మురళి నాయుడు మరియు కమల్ కుమార్, టిడిపి నాయకులు చలపతి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం . రామానాయుడు, రాజేంద్ర, బాబు నాయుడు, శోభన్ బాబు, రమేష్, శంకర్ తాటిపర్తి, గుర్రప్ప చిన్న సింగమల, రమణారెడ్డి కొతకండిగా, మాధవి - చిన్న సింగమల సర్పంచ్, రమాదేవి-మహిళా అధ్యక్షురాలు, సుప్రియ నాయుడు. ఓబుల్ రెడ్డి, వి గోవర్ధన్ నాయుడు కొమ్మనగుంట, శంకర్ నాయుడు కనపర్తి వసంత నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రయ్య, చలపతి, సింగమాల భాస్కరయ్య, గున్నయ్య, సచివాలయం సిబ్బంది, మరియు టిడిపి తదితర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పార్లపల్లిలో ఎమ్మెల్యే కోనేటికి ఘన స్వాగతం

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండలం పార్లపల్లి గ్రామంలో సోమవారం ఉదయం సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు గ్రామప్రజలు మంగళ హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలకడం విశేషం. కార్యక్రమం ముగిసేంత వరకు డప్పుల మోతతో పూలవర్షం నిర్విఘ్నంగా కొనసాగడం గమనార్హం. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం, చంటి బిడ్డలకు అన్నప్రాసన కార్యక్రమం ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదుగా చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించడం విశేషం.

# ఇది ప్రజా ప్రభుత్వం.. డా.సురేష్ బాబు



**కుప్పం, మేజర్ న్యూస్:** సుపరిపాలన -తొలి అడుగు ఇంటి ఇంటికి- తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ 7వ వార్డ్ బేవనపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ సురేష్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల నుండి ప్రభుత్వ పనితీరు మీద ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించా లనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు. ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్, 193 బూత్ కన్వీనర్ వేణు గోపాల్ కో కన్వీనర్ జగన్మోహన్ , హరి, అమరేష్ , గోవిందా



తెలుగుదేశం పార్టీ నాయకులు కే కన్నన్, వెంకటరమణ బాబు, రాజారాం, ప్రమోద్, కదిరప్ప బాలాజీ , మల్లికార్జున్ బూత్ ఇన్చార్జిలు మరియు కె.ఎస్.ఎస్ ఇంచార్జిలు తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు బేవనపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంబలేరు బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ**
**- పంబలేరు బ్రిడ్జిని ఎమ్మెల్యే పాశం సునీల కుమార్ తో కలిసి పరిశీలించిన మంత్రి బీసీ**
**- నియోజకవర్గంలో ప్రాధాన్యత క్రమంలో ఆర్ అండ్ బి రోడ్లను అభివృద్ధి చేస్తాం : మంత్రి బీసీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** గూడూరు పట్టణంలోని స్థానిక స్టెల్లా కాలేజ్ వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన పంబలేరు బ్రిడ్జిని నేడు స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పరిశీలించడం జరిగింది.. గతంలో టిడిపి ప్రభుత్వంలో రూ. 18 కోట్లతో బ్రిడ్జికి శంకుస్థాపన చేయడం జరిగింది.. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ బ్రిడ్జి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయిన దుస్థితి.. బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో అక్కడి నుంచి బస్సులు వచ్చే పరిస్థితి లేక ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అయితే నేడు బ్రిడ్జికి నిధులు రాలేదని ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని మంత్రి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ తీసుకురావడం జరిగింది.. దీంతో నేడు మంత్రి బ్రిడ్జిని పరిశీలించి.. అనంతరం అక్కడి నుంచే తిరుపతి మైనింగ్ ఏడితో ఫోన్లో మాట్లాడి.. ఈ బ్రిడ్జ్ కి సంబంధించి గూడూరు DMFO నిధులు ఎంత మేరకు మంజూరయ్యాయి.. ఏ ఏ పనులకు ఎంత మేరకు ఖర్చు పెట్టారు.. తదితర సమగ్ర వివరాలను తెలియజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది..

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణ విషయంలో సరైన డిజైన్లు చేయకపోవడం వల్ల గతంలో రూ. 17 కోట్లతో చేపట్టిన పనులు నిరుపయోగంగా మారిపోయాయి.. దీంతో నేడు మరో రూ. తొమ్మిది కోట్లు బ్రిడ్జ్ పూర్తి చేయడానికి కావాలని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కోరుతున్నారు.. ఈ నిర్మాణం పూర్తయితే జాతీయ రహదారి నుంచి గూడూరు పట్టణానికి వెళ్లడానికి వీలుగా ఉండటంతో పాటు, ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గే అవకాశం ఉంది.. ఇప్పటికే రూ. 17 కోట్లు ఖర్చుపెట్టిన నేపథ్యంలో.. దీన్ని మధ్యలో వదిలేయలేని పరిస్థితి నెలకొంది.. గత ప్రభుత్వంలో తప్పులు జరిగినప్పటికీ నేడు వాటి వాటిని సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది.. ఈ నేపథ్యంలో అర్ధాంతరంగా ్రమధ్యలో నిలిచిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించి.. అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేందుకు సహకరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.

రాష్ట్రంలోROB ల నిర్మాణం విషయంలో గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం వహించారన్నారు.. ఈ నేపథ్యంలో అటువంటి వాటిని గుర్తించి మళ్లీ అంచనాలు పునః పరిశీలన చేసి వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అలాగే గూడూరు నియోజకవర్గంలో పలు ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి సంబంధించి మంత్రి దృష్టికి తీసుకురాగా.. ప్రాధాన్యత క్రమంలో ఆయా రోడ్లను అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది.





## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి: కమిషనర్ ఎన్.మౌర్య

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 55 వినతులు**




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** వర్షాలు కురుస్తున్న తరుణంలో నగరంలోని ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులతో మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫోన్ ద్వారా 15 మంది తమ సమస్యలు తెలుపగా, 40 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు అనీష్ రాయల్, పునీత కోరారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద చేపడుతున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు కోరారు. రైల్వే కాలనిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, టిటిడి పరిపాలనా భవన పక్కన కాలువపై మూత వేయడం వలన చివర్లో ఇండ్లపైన చెత్త వస్తోంది పరిష్కరించాలని, వర్షాలు పడ్డ సమయంలో లీలామహల్ వద్ద రోడ్డు పై నీరు పారకుండా చర్యలు తీసుకోవాలని, రాఘవేంద్ర నగర్ వద్ద తెలుగు గంగ నీటిలో మురుగునీరు కలుస్తోంది పరిష్కరించాలని, పట్నూలు వీధిలో చిన్న కాలువలు ఉండడం వలన నీరు రోడ్లపై వస్తోంది, కొత్త కాలువలు ఏర్పాటు చేయాలని, కోటకొమ్మల వీధిలో ఎటువంటి అనుమతులు లేకుండా హొటల్ నిర్వహిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ లపై వ్యాపారాలు నియంత్రించాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, గోమతి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## ఏ డే విడ్ తుడా చైర్మన్ తుడా పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటన..

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి 'ఏ డే విడ్ తుడా చైర్మన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాలల్లో స్థానిక శాసనసభ్యులతో కలసి తుడా అధికారులు, స్థానిక ప్రభుత్వ అధికారులు కలసి పర్యటించి ప్రజల అవసరాలు గుర్తించి అక్కడే అనుమతులు మంజూరు చేసే విధంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో అనుమతులు లేని లేఅవుట్లను, అనుమతి లేని భవన నిర్మాణాలను గుర్తించి వారు తుడా అనుమతులు పొందే విధంగా చర్యలు తీసుకుంటారు. డ్రైనేజీ నిర్మాణాలు, సిసి రోడ్లు, చెరువుల బ్యూటిఎ కేషన్, ప్రభుత్వ పాఠశాలలకు ఆట వస్తువులు మంజూరు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం పై సోమవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా ధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వివరించారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తుడా భివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని కావలసిన నిధులు మంజూరు చేస్తామని సి ఎం హామీ ఇచ్చారని తెలియజేసారు.ప్రతి మండలంలో 5 నుంచి 10 కోట్లు తుడా నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఏఏ అభివృద్ధి పనులు కావాలో గుర్తించడానికి ఏ డే విడ్ తుడా చైర్మన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. తుడాకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా తుడా అధికారులు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపర్డెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి ఇతర అధికారులు పాల్గొన్నారు.